చందా వివరాలు
ఆదివారం వారపత్రిక
సంవత్సరం చందా రు 6-0-0 — అర్ధసంవత్సరం చందా రు 3-8-0
దినపత్రిక, ఆదివారంసంచికతో కలిసి—
సంవత్సరానికి రు 26-0-0 | ఆదివారం సంచికగాక— సంవత్సరానికి రు 20-0-0
అర్ధసంవత్సరం 13-8-0 | ఆరుమాసాలకు 10-4-0
3 మాసాలకు 6-12-0 | 3 మాసాలకు 5-4-0

Reg. No. 1118. విడిపత్రిక ఒకణా.

ఆంధ్రపత్రిక

300036 Founder : K. NAGESWARA ROW

VOL 31. THE ANDHRA PATRIKA MADRAS, TUESDAY, 31-10 1944 No 171

యుద్ధానంతరం ఇండియా విషయమై అమెరికా జోక్యం కలిగించుకోవచ్చును

ఇండియాలో వార్తల సెన్సార్‌షిప్

బ్రిటిషు రచయిత విమర్శ

లండను, అక్టోబరు 29: వార్తల సెన్సార్‌షిప్ విధానంలో బ్రిటను, ఇండియాల మధ్య గల తేడాగురించి డెయిలీ వర్కరు పత్రికలో వాల్టర్ హౌస్ ఇలా వ్రాస్తున్నాడు:

"బ్రిటనులో సెన్సార్‌షిప్ పద్ధతి ఇలా వుంది: పత్రికలవారు తమ వార్తానివేదికలను సెన్సార్‌కు పంపుతారు. భద్రతా కారణములు ననుసరించి సెన్సార్ కొన్ని భాగాలను తీసివేస్తాడు. లేదా ప్రచురించవద్దని సలహా ఇస్తాడు. కాని సంపాదకుడు తన స్వంతబాధ్యతపై పూర్తి నివేదికను ప్రచురించుకోవచ్చును.

"ఈ మాత్రపు స్వాతంత్ర్యం అయినా భారతీయ పత్రికలకు లేదు లండన్‌నుంచి భారతీయ పత్రికలకు పంపబడు తంతీ వార్తలను ఇండియా ప్రభుత్వాధికారులు సెన్సార్ చేసి సంపాదకులకు పంపుతారు. ఈ విధంగా పంపాదకులకు చేసిన వార్తా నివేదిక తలాతోకా లేకుండా, అగమ్య గోచరంగా వుంటుంది. తీసివేయబడిన భాగాలేమిటో సంపాదకులకు తెలియదు. పోని స్వంత ఉపయోగానికైనా అభాగాలు ఆయన కెరుకచేయబడవు"

"టిర్పిట్జ్" పై విమానదాడి

లండను, అక్టోబరు 29: జర్మన్ యుద్ధనౌక "టిర్పిట్జ్" పై రాయల్ విమానాలు ఈ ఉదయం దాడి జరిపినది.

నార్వేజియన్ రేవు పట్టణమైన ట్రోమ్‌సీ సమీపంలోని ఫ్జోర్డ్‌లో లంగరువేసివుండగా ఈ నౌకపై రాయల్ విమానాలు నూటిదెబ్బతీసినది.

"టిర్పిట్జ్" ప్రమాణం 45,000 టన్నులు. అక్టోబరు 17 వ తేదీ ప్రాంతంలో ఈ నౌకను జర్మనులు ఆర్కిటిక్ ప్రాంతానికి మార్చారు.

బ్రిటిష్ తత్వశాస్త్రజ్ఞులు రసెల్ నమ్మకం

'కాంగ్రెస్‌నాయకుల విడుదల చేయవలసిన సమయం ఆసన్నమైంది'

భారతదేశాన్ని పాలింప బ్రిటన్‌కు హక్కులేదని అమెరికన్‌ల అభిప్రాయం



"నాకు తెలిసినంతవరకు, ఇండియాను గురించి తెలిసిన వారుమ్నూ, ఇండియాలో వుండివచ్చిన ఆంగ్లేయులునూ నావలెనే తక్షణం ఇండియానుంచి వైదొలగాలని అభిప్రాయం కలిగివున్నారు. చర్చిల్, ఆయనతో ఏకీభవించు కొందరు డైహార్డ్సునినా, ఇతర ఆంగ్లేయులందరూ ఆ ప్రకారం చెప్పడానికి సిద్ధంగా వున్నారు.

"1921 లో ఐర్లెండ్ విషయమై జోక్యం కలిగించుకున్నట్లే ఈ యుద్ధం పూర్తికాగానే అమెరికా ఇండియాసమస్య విషయమై చాటుగానో మాటుగానో జోక్యం కలిగించుకొని తీరుతుంది. ఇండియాలో వుంటానికి బ్రిటిషువారికి హక్కులేదని అమెరికన్‌ల అభిప్రాయం" అంటూ బెర్ట్రాండ్ రసెల్‌గారు హిందూపత్రిక లండన్‌విలేఖరి కొసగిన ఇంటర్‌వ్యూలో స్పష్టంచేసినారు.

అమెరికా అధ్యక్షుని ఎన్నికలు

తీవ్రపోటీ

న్యూయార్క్, అక్టోబరు 28: అధ్యక్షుడు రూజ్‌వెల్టు, డ్యూయీ ఇరువురున్ను హోరాహోరీ పోరాటం సాగిస్తున్నారు. లక్షణాలనుబట్టి మూడో కొత్త అధ్యక్షుడు ఆట్టే ఎక్కువ వోట్లతో ఆ పదవికి వచ్చేటట్లు కనిపించడంలేదు. పసిఫిక్ విజయాలనూ, ఆ రంగంలో పురోగమనమందున్న మిలిటరీ సంఘటనలనూ బట్టిచూస్తే రూజ్‌వెల్టే మళ్లీ నాలుగవసారి అధ్యక్షస్థానం ఆక్రమించవచ్చునని తోస్తున్నది.

డ్యూయీగారికి ఈ ఎన్నికసందర్భంలో ఆయన ప్రతిస్పర్ధి కలలోకూడా ఎరుగొక్కనట్టి అనేక సమస్యల అనర్థాలు తటస్థపడుతున్నవి.

ఇంతటి తీవ్రపోటీ ఇదివరకెన్నడూ కనివిని యెరుగమని విమర్శజ్ఞులు చెప్పుకొంటున్నారు.

మంత్రివర్గంపై విశ్వాసరాహిత్యం

ఫ్రాంటియర్ శాసనసభకు కాంగ్రెసుపక్ష తీర్మానం

పెషావరు, అక్టోబరు 29: ప్రస్తుత మంత్రివర్గంపైన ఒక విశ్వాసరాహిత్య తీర్మానాన్ని ఫ్రాంటియర్ శాసనసభలో ప్రతిపాదించడానికి కాంగ్రెసు పార్లమెంటరీ పక్షంవారు నేటిదిన నిశ్చయించారు. శాసనసభను వెంటనే సమావేశపరచవలసిందిగా గవర్నరుకు విజ్ఞప్తి పంపడానికి కూడా వారు నిర్ధారణ చేసుకొన్నారు.

నాఅభిప్రాయాలుమారలేదు

లండను, అక్టోబరు 27: "నేను భారతీయుడనై యుండినయెడల శ్రీ సి రాజగోపాలాచారిగారితో సమీకభవించి, ఆయన సూచించిన పద్ధతిని సమర్థించి యుండెడివాడను." అని నేను నాతో దీర్ఘకాలము, భారతదేశమునకు సంబంధించిన అనేక విషయములనుగూర్చి ముచ్చటించుచు బ్రిటిషు తత్వశాస్త్రజ్ఞులలో ప్రథమగణ్యుడగు బర్ట్రాండు రసెలుగారు ప్రకటించిరి.

త్రినిటీ కళాశాలయందలి వారి పఠన మందిరములో మేము ఉపవిష్టులమై యుండగా వెలుపల వానజల్లు పడుచుండెను. చాల చలిగా నుండెను. ఆ వానలోను, చలిలోను కలకాలములో చదువు విద్యార్థులను, విద్యార్థినులను పడివడిగా వెళుచుండిరి. భారత రాజకీయముల ఉద్వేగము, ఆవేశము అచ్చట మందునకైనను కనబడలేదు. కాని ఎంతగొప్ప తత్వశాస్త్రజ్ఞుడో అంతగొప్ప సాంఘిక శాస్త్రవేత్తయగు బర్ట్రాండ్ రసెల్‌గారు భారత సమస్యల సంపూర్ణ పరిజ్ఞానముతోను, శాంతముగాను, నిష్పక్షపాతముగాను మాట్లాడెను. "హిందువులైనప్పటికి మహమ్మదీయులైనప్పటికి భారతదేశమునందలి వివిధ సంఘములవారికి అన్యోన్య సహకారభావ మేర్పడుటకు నేను సర్వాత్మనా ప్రయత్నింపగలను" అని వారు చెప్పిరి.

పాకిస్థాను విషయమై ఆయన అభిప్రాయము తెలుప నిరాకరించెను. ఈ విషయ

2 వ పేజీ చూడుడు

58 జపాన్ నౌకలు నష్టం

లేటీదీవిలో రెండువంతుల ఆక్రమణ

ఫిలిప్పీన్స్, అక్టోబరు 29: లేటీదీవిలో మూడింట రెండు వంతులు అమెరికన్‌సేనలకు వశపడిందని జనరల్ మెక్ ఆర్థర్ ప్రకటిస్తున్నాడు. లేటీదీవిలో యుద్ధం ప్రారంభమైన యుద్ధం నిమిత్తమైనప్పేనని కూడా ఇదే ప్రకటన తెలియజేస్తున్నది. ప్రముఖస్థానాలన్నీ మిత్రసేనల చేజిక్కినవి. అమెరికన్ 24-వ సైన్యం ముప్పేట ముట్టడి సాగించి, నాల్గు క్రొత్త పట్టణాలను ఆక్రమించుకున్నది.

58 శత్రునౌకల నష్టం

ఫిలిప్పీన్స్‌ప్రాంతంలో మొత్తం58జపాను నౌకలు మునిగిపోవడమూ, నష్టపడడమూ సంభవించిందని అడ్మిరల్ నిమిట్జ్ ప్రకటిస్తున్నాడు.

అడ్మిరల్ నిమిట్జ్ తన దీర్ఘప్రకటనలో ఇంకా ఇలా కూడా తెలియజేస్తున్నాడు.

"ఫిలిప్పీన్స్ సమీపంలోజరిగిన రెండవ నౌకాయుద్ధంలో 6అమెరికన్ నౌకలు నష్టపడినవి. 24 జపాన్ నౌకలు ముంచబడినవి. 13 నౌకలు అతితీవ్రంగా నష్టపడినవి కాబట్టి మునిగిపోయే వుండవచ్చు. ఇవిగాక ఇంకా 21 నౌకలు నష్టపడినవి. మొత్తంమీద జపాన్‌నౌకలకు ఘోరపరాజయం సంభవించిందనే అంగీకరించాలి.

1942 మే 18 వ తేదీన కోరల్‌సముద్రంలోనూ, 1942 జూన్ 6 వ తేదీన మిడ్వేదీవులవద్దనూ, ఆ సంవత్సర మే నవంబరు 15 వ తేదిన గ్వాడాల్ కెనాల్ వద్దనూ, 1944 జూన్ 19 వ తేదీన ఫిలిప్పీన్ దీవుల సమీపంలోను జరిగిన నౌకాయుద్ధాలతో ఇటీవల ఫిలిప్పీన్స్‌వద్దజరిగిన యుద్ధాన్ని సరిపోల్చవచ్చు.

సింగపూర్‌నుంచి శత్రునావలువస్తున్న జాడ అక్టోబరు 21, 22 వ తేదీలనే కనిపెట్టబడింది. యమాటో, ముసాసీ, నగాటో, కాంగో, హరానా అనే ఐదు శత్రుయుద్ధనావలు, 8 క్రూయిజర్లు 8 బుయాన్ సముద్రంద్వారా రాసాగినవి. సూలూసముద్రం ద్వారా రెండుయుద్ధనావలు, రెండు భారీక్రూయిజర్లు, 7 లేక 8 డిస్ట్రాయర్లు, రెండు తేలిక క్రూయిజర్లు వచ్చినవి. వీటి ఆగమనవార్త తెలియగానే మిత్రటాస్కుఫోర్సు విమానాలు విజృంభించసాగినవి. శత్రువిమానాలకు, మిత్రవిమానాలకు మధ్య ఇక్కడజరిగిన యుద్ధంలోనే 100 జపాన్ విమానాలు నాశనంకావడం సంభవించింది. మిత్రరామన వాహకనౌక "ప్రిన్స్‌టన్" బాంబుదెబ్బలకు ఈ యుద్ధంలోనే నాశనమైంది. అక్టోబరు 23వ తేదీ మధ్యాహ్నం ఎంగాలో అగ్రానికి 200 మైళ్లదూరంలో దక్షిణదిశకు తరలివస్తున్న కొత్తశత్రునౌకాబలం కనిపించింది. ఇందులో 17 యుద్ధపడవలు, పెద్ద విమానవాహకనౌక, ఇంకా చాలా క్రూయిజర్లు వున్నవి. అక్టోబరు 24 వ తేదీ ఉదయం మిత్రనౌకారక్షణ విమానాలు వెళ్లి శత్రునౌకలపై దెబ్బతీసినవి. ఈ దాడిలో శత్రునౌకలు మునిగిపోవడమూ, తీవ్రంగా నష్టపడడమూ జరిగింది.

మున్ముందు జపాన్ భరతంపడతాము"

నిమిట్జ్ ప్రకటన

న్యూయార్క్, అక్టోబరు 29: ఫిలిప్పీన్స్ నౌకాయుద్ధంలో జపాన్‌నౌకలు సర్వనాశనమై ఘోరపరాజయాన్ని ఎదురుకొన్నవనీ, మిత్రనౌకల తడాకా ఎలా వుంటుందో శత్రునౌకలు బాగారుచి చూసినవనీ, ఫిలిప్పీన్స్‌కు దాస్యవిముక్తి చేకూరిన తర్వాత, అక్కడి ఆశ్రయాలను విరివిగా ఉపయోగించుకొన్నప్పుడు జపానువారు మరీ జాడలమైన దెబ్బలకు గురికావలసి వస్తుందనీ అడ్మిరల్ నిమిట్జ్ ప్రకటిస్తున్నాడు.

పాతికేళ్లలో నిరక్షరాస్యతా నిర్మూలనం

పరభాషద్వారా విద్యాభ్యాసం భారతీయులకు నష్టం

జాన్ సార్జెంట్‌గారి అభిప్రాయం

లండన్, అక్టోబరు 30: "మొదటి పాతిక సంవత్సరాల్లోనూ 10 మొదలు 40 ఏళ్ళ లోపుగల భారతీయు లందరిలో నిరక్షరాస్యతను నిర్మూలించడమే ప్రధాన కార్యక్రమం" అంటూ ఇండియా ప్రభుత్వ విద్యాశాఖా కమీషనర్ జాన్ సార్జెంట్ బి. బి. సి. నుంచి ప్రసంగించుతూ తెలియచేసినారు.

"కేవలం సంకుచిత దృష్టిలో ప్రజల అక్షరాస్యులుగా చేయడం మా సంకల్పం కాదు."

ఉన్నత విద్యావిధానంగురించి మాట్లాడుతూ విద్యార్థులను ఎన్నుకోవడంలోనే ఎక్కువ జాగ్రత్తగా వుండాలన్నారు. 'భారత ప్రజానీకం అద్భుత మేధాశక్తి కలిగివుంది. కాని రాణించడంలేదు. వయోజన విద్యఅంటే కేవలం అక్షరాస్యతనే ఇప్పటికీ భావింపబడుతోంది' అని వీరంటున్నారు.

పరభాషలో విద్యాభ్యాసం జరగడం వల్ల భారతీయులు అనేక ఇబ్బందులకు లోనగుచున్నారని అంగీకరిస్తూ ప్రస్తుతం మరోభాష లేనందున ఇంగ్లీషే భారతీయులకు విశ్వవిద్యాలయాల్లో శరణ్యంఅంటారు.

"తండ్రుల కంటే కల్లులకు అధికంగా విద్యగరపడం అవసరం. భారతస్త్రీలు చాలామంది తమకొడుకులకు చదువు కొనాలనీ కూతుళ్లకు అక్కర్లేదనీ అభిప్రాయపడుతున్నారు" (రాయిటర్)

'జపాన్ దౌర్బల్యావస్థలో వున్నదనడానికివీల్లేదు'

అమెరికా నౌకాశాఖ సహాయకార్యదర్శి ప్రకటన

లాస్ ఏంజెల్స్, అక్టోబరు 27: అమెరికన్ నౌకాదినోత్సవ సందర్భంలో నౌకాశాఖ సహాయమంత్రి రాల్ఫ్ ఏ. బార్ట్ యుద్ధానంతరంకూడా అమెరికా బలీయమైన నౌకాబలాన్ని కలిగివుంటేనే గాని ప్రపంచశాంతి రక్షించడానికి వీలుపడదని ఉపన్యసించారు.

ఇరవు ఇంకా తెలియజేసిన విషయాలు ఇవి:

"జపాన్ సైనిక పరిస్థితిగాని, ఆర్థిక పరిస్థితిగాని మనం అనుకున్నంతదుర్బలంగా లేవు జపాన్‌నౌకా, విమానబలాలను మనం బాగా కుంగతీసినమాట నిజం. జపాన్ సేనల అంతర్రక్షణ శ్రేణిలోకే మనసేనలు చొచ్చుకుపోయినమాట కూడ నిజం. కాని ఒకవిషయం మాత్రం మనం మరువకూడదు. ఆసియాఖండాన్నీ, ఈస్టుఇండీస్ దీవులను కొల్లకొట్టి తెచ్చిన సాధనసంపదతో జపాను తనదేశ ప్రాంగణాన్ని తీవ్రంగా, తిరుగులేకుండా బలపరచుకున్నదన్నదే ఈ విషయం. మనం జపానును తాత్కాలికంగా ధ్వంసంచేసివేస్తే చాలదు తరతరాలవరకు జపానువాటికి యుద్ధసామర్థ్యం లేకుండా వారి సర్వసాధన సంపదను నాశనం చేయాలి."

దిగ్భ్రమ కలిగించు నాజీ రక్షణశ్రేణి

తూర్పు ప్రష్యా యుద్ధంలో స్తబ్ధత ఏర్పడింది

మాస్కో, అక్టోబరు 29: ఆర్కటిక్ రంగాన అన్నిప్రదేశాలలో జనరలు మెరెట్‌స్కావు సేనలు ఉత్తర నార్వేలోనికి ద్వారమును విస్తరించుకొనేందుకు వత్తిడి ఎక్కువ జేస్తున్నవి. పెట్సామో ప్రాంతంలో సోవియట్లు కిర్కెనెస్ నుంచి రోవనేమీ వరకు ప్రధాన రహదారి మార్గాన్ని విముక్తి పరచారు. ఉత్తర నార్వేను సంపూర్ణంగా విముక్తి పరచాలనే ఆశయంతో శీతకాల పోరాటానికి రష్యనులు భారీసన్నాహాలు గావించియున్నట్లు వార్తలు సూచిస్తున్నవి. నార్వేసేనలు కూడా యీ పోరాటంలో తరువాతి కలుగకో వచ్చునని నమ్మబడుచున్నది.

తూర్పు ప్రష్యాపోరాటం

తూర్పు ప్రష్యాలో పెచ్చుపెరుగుతున్న జర్మన్ అసంఖ్యాకమైన బలాలను రష్యన్ అగ్రసేనలు అన్నిరంగాలలో ఎదుర్కొంటూ పోరాడుచున్నవి. జర్మనులు తమ రిజర్వు ఆయుధ సామగ్రులను విశేషముగా యుద్ధంలోకి వాడుచుండుటచేత రష్యనులు అతిఎక్కువగా శత్రు అగ్నిగోళాలకు గురియగుచున్నారు. తూర్పు ప్రష్యాలోని జర్మన్ సేనలు వాడుచున్న అపార ఆయుధ సామగ్రిని యిటీవలపూర్వంరష్యనులు యీ యుద్ధంలో ఎన్నడూ ఎదురించియుండలేదట.

తూర్పు ప్రష్యాలో సోవియటు సేనల ప్రధాన విజృంభిత జర్మనుల బలీయమైన తిరుగుబాడులవల్ల దిగ్భ్రమ కలిగించే జర్మన్ రక్షణవల్లను కొంత మందగించినది. భూగర్భంలో నిర్మించిన గట్టికాతి కట్టడముల రక్షణ స్థానములలో జర్మన్ సైనికులు దాగియుంటూ భీకరంగా పోరాడుచున్నారు.

సోవియటుటాంకులు పైకివెళ్లినప్పటికి యీ రక్షణలు ఏమాత్రం నాశం కాకుండా యుంటున్నవి.

మాస్కోకి మిత్రపురోగమనం

టిల్బర్గ్‌దాటి మిత్రపురోగమనం

లండన్, అక్టోబరు 29: బ్రేడాలోని జర్మన్ సేనలన్నిటినీ కబళించుటమైనదని రాయిటర్ ప్రత్యేకవిలేఖరి వ్రాస్తున్నాడు. టిల్బర్గుకు ఉత్తరంగా మిత్రసేనలు స్ప్రింగ్‌ఖిళగా ఆరుమైళ్లు ముందుకు పోయినవి.

నైరుతి హాలెండులో....

నైరుతి హాలెండులో మిత్రసేనలు పెద్దపెట్టున ముట్టడి ప్రారంభమైన దనడానికి అనేకసూచనలు కనిపిస్తున్నవని కెనడియన్ ప్రథమసైన్యంతోవున్న రాయిటర్ ప్రత్యేకవిలేఖరి వ్రాస్తున్నాడు.

జెర్జన్-రూసెండాల్‌రస్తానునరికివేసిన మిత్రసేన మూడు మైళ్లు ముందుకు పోయి మోర్‌ప్ట్రాలెను పట్టణాన్ని చేరినవి. జర్మనులు తిరోగమనం సాగిస్తున్నప్పటికీ పశ్చిమ పార్శ్వంలో జర్మనులు తీవ్రయుద్ధమే సాగిస్తున్నారు.

మిత్రసైనికశ్రేణి శీఘ్రగతిని మాస్ నదిని సమీపిస్తున్నదని కూడా రాయిటర్ ప్రత్యేకవిలేఖరి వ్రాస్తున్నాడు.

జెలిలెండు దీవిలోని కెనడియనుసేనలు సముద్రతీరంలో దిగిన మిత్రసేనలు కలుసుకొన్నవి.

బ్రిటిషుసేనలు లూస్ అప్ జాండ్ అనే పట్టణాన్ని పట్టుకొన్నవి.

హాన్ స్వీర్డు, వెమెల్డింజి కాల్వపైగా కెనడియను సేనావాహినులు దక్షిణ జెలిలెండులో ఇంకా దిసుతునే వున్నది.

బ్రూయెర్స్‌కు దక్షిణంగా నాల్గున్నర మైళ్లలో వున్న జుస్సారస్టీ పట్టణాన్ని మిత్రసేనలు వశపరుచుకొన్నది.

వెన్లోకు పశ్చిమంగా డ్యూస్బ్రీ కాల్వ ప్రాంతంలో తీవ్రయుద్ధం సాగుతున్నది. అదనపు జర్మన్ బలం వచ్చిచేరింది. రోర్మండ్‌కు, వెన్లాకుమధ్య మ్యూస్‌నదిపైవున్న రెండు ప్రధాన వంతెనలను విమానదాడులు జరిపి ధ్వంసం చేయడమైనది.

రూసెండాల్‌కు, హెర్టోజెన్‌బాష్‌కు మధ్య ఉబ్బెత్తుగావున్న శత్రుశ్రేణి సరళం చేసి, సంక్షిప్త పరచడమైనదని జర్మన్ యుద్ధవిలేఖరి హ్మాల్‌ఫుస్ వ్రాస్తున్నాడు.

ఆకెన్ సమీపంలోవున్న మిత్రసరఫరా ఆశేంద్రంపై జర్మన్ విమానాలు దాడిజరిపినవట.

జర్మన్ సేనాని ఫీల్డ్‌మార్షల్ మోడెల్ ప్రారంభించిన ఎదురుదాడి ఫలితంగా జనరల్ డెంప్సీ ఆధ్వర్యంకింద పోరాడుతున్న అమెరికన్ సేనలు లీసెల్ అనే గ్రామాన్ని వదలివేయవలసివచ్చింది. జర్మనులు పశ్చిమదిశకు రెండుమైళ్లు తోసుకు వచ్చారు. లీసెల్ డ్యూర్మీక్, మీజెల్‌కు మధ్య వున్నది.

లక్జెంబర్గునగరంపై జర్మన్ భారీఫిరంగులు 28 వ తేదీ ఉదయం కాల్పులు సాగించినది.

బల్గేరియా యుద్ధ విరమణము

మిత్రరాజ్యాలతో ఒడంబడిక

లండన్, అక్టోబరు 29: "బల్గేరియన్ సాయుధసేనలను, అధికారులను, ఒక నిర్ణీతకాలంలో గ్రీసునుంచీ, యుగోస్లేవియా నుంచీ ఉపసంహరించుకోవాలి యుగోస్లేవియా ప్రాంతాలను గాని, గ్రీసుప్రాంతాలనుగాని చేర్చుకోవటానికి బల్గేరియా ప్రభుత్వం గావించిన శాసనాల, ఉత్తర్వులు రద్దుచేసుకోవాలి." బ్రిటను, అమెరికా, రష్యాలు, బల్గేరియాతో గావించుకొన్న యుద్ధవిరామ సంధిలో ప్రధాన షరతులలో ఇది ఒకటి విరామసంధిషరతులు ఇవాళ రాత్రి ప్రకటించారు.

మాస్కో వరతులప్రకారం శనివారమే సంతకం జరిగింది. అప్పటినుంచి ఇవి అమలులోకి వచ్చినట్లే

కమ్యూనిష్టు విద్యార్థుల సభ

బందరులో గలభా

(స్వకీయ విలేఖరి)

బందరు, అక్టోబరు 30: ఆంధ్రరాష్ట్ర కమ్యూనిష్టుపార్టీ విద్యార్థులసభ శుక్రవారంనాడు బందరులో ప్రారంభమయినది. రెండురోజులు రహస్యంగా జరిగినది. నిన్నరాత్రి ఆఖరుసమావేశము గలభాతో ముగిసినది. సాయంకాలం స్థానం నరసింహారావుగారు నాటకాలు విద్యావ్యాప్తికి ఎట్లు తోడ్పడగలవో తెల్పుచు ఉపన్యసించిరి. అధ్యక్షులు కాట్రగడ్డ నారాయణరావుగారికి ఊరేగింపు జరిగెను. అ. భా. విద్యార్థి ఫెడరేషను కార్యదర్శి పరమేశ్వరనుగారు సభను ప్రారంభించుచు 1942 ఆగస్టునుండి గాంధీ-జిన్నా సంభాషణల విఫలత్వం వరకు జరిగిన రాజకీయాంశములన్నీ పేర్కొంటు ఉపన్యసించి, గాంధిగారి నిర్మాణకార్యక్రమం కొనసాగించుటకు విద్యార్థులు తోడ్పడవలెననిరి.

సందేశాలు సభలో చదివిన పిమ్మట అధ్యక్షుడు తన ఉపన్యాసం ప్రారంభించగానే అనేకమంది ప్రశ్నలువేయ ప్రారంభించిరి. జవాబులు చెప్పక అధ్యక్షుడు ఉపన్యాసం పయిన్నుంచుకొని అతని రాజకీయ వైఖరిని విమర్శించుచు పలువురు ప్రశ్నలు వేసిరి. కాలంటీరులు ప్రశ్నలువేసినవారిని లాఠీలతో తరుమగా కొందరికి దెబ్బలు తగిలినవి. అంతట అధ్యక్షుడు స్థాయిసంఘం వారు గావించిన తీర్మానాలు సభలో చదువకనే అంగీకరింపబడినట్లు ప్రకటించిరి. పత్రికా విలేఖరులను సభ కాస్వానిపలేదు.

ఈ ద్వంద్వవిధానం ఉన్నంతవరకూ సుస్థిర ప్రపంచశాంతి అసంభవము

బ్రిటిష్‌ప్రభుత్వం ఇండియావిధానంపై అమెరికన్ నీగ్రోపత్రికనిశితవిమర్శ

లండన్, అక్టోబరు 29:— భారతదేశంలో అమెరికా అధ్యక్షుని ఆంతరంగిక ప్రతినిధిగావుండి విలియం ఫిలిప్స్ యాజ్‌వెల్టుకు వ్రాసిన లేఖలలోని రెండు ప్రధాన భాగములను ప్రచురించుచూ అమెరికా నీగ్రోపత్రిక 'పిట్స్‌బర్గు కొరియర్' ఇండియాయెడల బ్రిటిషువారి నిరంకుశ ధోరణికి బాధ్యతనంతనూ బ్రిటిషుప్రధాని చర్చిల్‌మీదా, ఆయన టోరీప్రభుత్వంమీదా వుంచుతూవున్నాడు. అమెరికా రాజ్యాంగతంత్రజ్ఞుడు ఫిలిప్స్ అంటూ ఒక వ్యాసాన్ని ప్రకటించింది.

అమెరికాలో నీగ్రోలకు అవకాశం ఇవ్వడానికి దక్షిణరాజ్యాలవారు ఎంత విముఖంగా, అయిష్టంగా వున్నారో, భారతదేశం గొంతుమీద కాలుతీయడానికి బ్రిటన్‌కు అంత అయిష్టం వుందంటూ ఆ పత్రిక ఇలా వ్రాసింది. "ఇండియా యెడల బ్రిటిషు వైఖరీ, దక్షిణరాజ్యాల్లో నీగ్రోలయెడ అమెరికా ధోరణీ, ప్రస్తుత యుద్ధలక్ష్యాలలోని కపటమును నల్లడిచేస్తున్నవి. అంతేగాదు. మరో విషయంకూడా విదితమైంది. ఈయుద్ధంలో పోరాడి, ప్రాణాలర్పిస్తున్న వివిధతెగల జాతుల లక్ష్యములన్నీ, విలియం ఫిలిప్స్‌అన్నట్లు, శ్వేతజాతులకే లాభకరంగా ఉండాలని పట్టుపట్టే ప్రచండశక్తులు ఉన్నాయని స్పష్టమైంది. మన దక్షిణరాజ్యాల్లోని టోరీలు, ఈ కపటనాటకాన్ని సాగించవచ్చును గాని తూర్పుదేశాల్లో మాత్రం విషమ ఫలితాలను కలిగిస్తుంది. ఇందువల్ల ఈ యుద్ధాన్ని తదనంతరం శాంతిని సాధించుటకు అమెరికన్‌ల, బ్రిటిషువారు ఎందరి ప్రాణాలనో అప్పించుకోవలసి వస్తుంది. బ్రిటన్‌లోనూ, అమెరికాలోనూ, బాధ్యతగల వర్గాలు ఈ ధోరణిలో మాట్లాడుతూవున్నంతవరకూ మిత్రమండలి సుస్థిర, శాశ్వతపునాదులపై నిర్మింపబడజాలదు.

"నిష్కళంకంగా ఈ యుద్ధంలో నుంచి బ్రిటన్, అమెరికాలు బయటపడలేకపోతే ముమ్మందు దారుణ రక్తపాతాన్ని తలకించవలసి వుంటుందని రాసిపెట్టే వుంది.

"ఈ ద్వంద్వధోరణి ఉన్నంతకాలం శాంతి ఉండజాలదు." (యు ప్రె.)

స్టిల్‌వెల్‌కు ఏపని యిస్తారు?

వాషింగ్టన్, అక్టోబరు 29: బర్మా ఇండియా, చైనా రంగాల అమెరికన్ సర్వసేనానిగా నుండిన స్టిల్‌వెల్‌గారిని అమెరికాకు రప్పింపబడినట్లు వార్త తెలియగనే ఆక్రమిత చైనాపై దండయాత్ర సాగించుటకు ఆతనిని ప్రధాన సైనికోద్యోగిగా బహుశా నియమింపవచ్చునని యిక్కడ ఊహలు ప్రబలినవి.

సంతానం తప్పక కలుగును

మందు ఖరీదు రూ. 3 లు మాత్రమే

వివాహం విన తర్వాత చాలాకాలంవరకు బిడ్డలు కలుగని స్త్రీలు మా మందును వరసగా యేడు రాత్రులు పుచ్చుకొన్న సంతానవతు లగుదురు. 7 రోజులు భర్తసంబంధం లేకుండ మా "ప్రెగ్నాల్"వాడవలెను. 8వ రాత్రినుండి నియమం అక్కరలేదు. ఆమె గర్భవతియగును. ఈ మందు వేలమంది స్త్రీలకు సంతానభిక్ష పెట్టింది.

ఒక 'ప్రెగ్‌నాల్'సీసాలో 7మోతాదులుండును. వెల రు. 2/8/- పోస్టేజి రు. 0-9-0 వేరు.

ఆర్డర్లను యీదినువ అడ్రసుకు పంపుకోండి:—
లేడీ డాక్టర్, జెనానా దవాఖానా,
సి. డి. టి. పో. బా. 34, ఢిల్లీ. 2 (2-69)

LADY DOCTOR, ZENANA DAWA KHANA,
C. D. T. Post Box 34, DELHI.

అమ్మకము

ఒకే బ్లాకు 55½ ఎకరముల సరుగుడు భూమి అమ్మబడును. పూర్తిగా నెట్లు నాటబడినది. ఇప్పటికి 20 నెలల నాటి మొక్కలు 80 అంటుమంకి, 100 తాటి నెట్లు కలవు. సముద్రము, కొలమస్థ్య, లాటిస్ బ్రిడ్జికి 2½ మైళ్లదూరము. ఎకరం ఒకటింటికి రు 250/- లేదా దగ్గరిధర. వివరములకు :

ఆంధ్ర యేజన్సీస్ లిమిటెడ్,
120, ఆర్మీనియన్ వీధి, మదరాసు.

కావలెను

తాత్కాలికంగా పనిచేయుటకు ఒక సబ్ అసిస్టెంటు సర్జన్ కావలెను. గవర్నమెంటు, లోకల్ బోర్డ్సు, మునిసిపల్ సర్వీసు నుండి రిటైరయినవారు గూడ దరఖాస్తు పెట్టుకొనవచ్చును. స్త్రీలు గూడ యీ యుద్యోగమునకు అర్హులనుదురు. యోగ్యత Kలు అభ్యర్థుల నుండి దరఖాస్తులు 10-11-44 వరకు తీసికొనబడును. మిగతా వివరములకు గాను దిగువ అడ్రెసుకు వ్రాసి తెలిసికొనవచ్చును.

కమీషనరు,
మునిసిపల్ ఆఫీసు, విశాఖపట్టణము. } విశాఖపట్టణం మునిసిపాలిటి.

అమ్మకము

ఒక పోర్టబుల్ బాయిలర్, కాంపౌండు హై అండ్ లో ప్రజర్ యింజన్ 18-20 హెచ్. పి. తో. ఒరిజినల్ ప్రజర్ 140 lbs. మీద పనిచేయుచున్నది 20 సింగిల్ రోలర్ జిన్ను పూర్తిగా స్టాటా॥ ఒక యింగ్లీషు లేతు 14 అలిలు పూర్తి సెట్టు ఒక ఆయిల్ యింజన్ 28 బి. హెచ్. పి. కిరసనాయిలుతో పనిచేయుచున్నది. రెండు హారిజంటల్ ఆయిల్ యింజనులు 12 × 6½ బి. హెచ్. పి. హిందూస్తాన్ తయారు కోల్డ్ స్టార్టింగు.

అన్ని బాగా పనిచేయుచున్నవి.

వివరములకు ధరకు దిగువ అడ్రెసుకు వ్రాసి తెలిసికొనవచ్చును.

NARSEPALLI OIL MILLS,
Bellary.

నోటీసులు

ఇందువల్ల సమస్తమైన వారికి తెలియజేయడ మేమనగా మ్యూన్సిపల్ కౌన్సిలువారిచే ఆమోదింపబడిన తే 31-1-1944 ది నెం. 888 రు న్నూ తే 30-9-44 ది నెం. 175 రు తీర్మానముల ననుసరించి విశాఖపట్నము మార్కెట్టువార్డులోని బ్లాకు నెం 12 రు లోని 435, 436, 439 సర్వేనంబర్లున్నూ బ్లాకు నెం. 15 రు లోని 506, 507, సర్వే నంబర్లకున్నూ చెందిన "లే-అవుట్" లోని నెం. 18, 46, 14, 15, 49 ర్లు గల ప్లాట్లు గల మూన్సిపల్ ఖాళీ నివేశనముల యొక్క మొదటి వేలం పాటవార్లు పూర్తి క్రయధనం చెల్లించనందున, సదరు ప్లాట్లు మ్యూన్సిపల్ బస్ స్టాండుప్రక్క 1944 సం॥ నవంబరు 5 వ తేదీ లగాయితు ప్రతి ఆదివారం ఉదయం గం॥ 8 లు నుంచి గం॥ 12 లు వరకు బహిరంగముగా తిరుగ వేలం వేయబడును. పైని వేశనములకు సంబంధించిన పునర్వేలపు మరతులు మ్యూన్సిపల్ కమీషనర్ వారి వలన దరఖాస్తుపై పొందవచ్చును. పైని నివేశనముల వివరములను సూచించు "లే-అవుట్" ప్లాను మ్యూన్సిపల్ ఆఫీసులో చూపరులు పరిశీలన చేయవచ్చును.

మ్యూన్సిపల్ ఆఫీసు, విశాఖపట్నము, తేది 19-10-44. } పి. ఎస్. వాసుదేవన్, కమీషనరు. మ్యూ॥ కౌ॥

ఎంపైర్ ఆఫ్ ఇండియా లైఫ్ అస్యూరెన్సు కంపెనీ, లిమిటెడ్.

మద్రాసు సిటీలోను, ప్రాతినిధ్యములేని ఇతర తావులందును కంపెనీతరపున పనిచేయుటకు, పలుకుబడిగలవారినుండి దరఖాస్తులు కావలెను. సరసమైన ప్రీమియములేట్లను మితవ్యయముతోగూడిన నిర్వహణమునకు, లైయిముల శీఘ్రపరిష్కారమునకు ఈ కంపెనీ పేరొంది నదిగాన కంపెనీతరపున వ్యాపారముచేయుట చాల సులభము.

మంచి అనుభవము వ్యాపారదక్షత కలవారికి, జీతము, అలవెన్సుమీద డివిజిన్లు ఆర్గనైజరులు ఉద్యోగములు యివ్వబడును.

మరిన్ని వివరములు, షరతులకు వ్రాసి కనుగొనవచ్చును. ద్రాంచి కెశిరిరి,

ఎంపైర్ ఆఫ్ ఇండియా లైఫ్ అస్యూరెన్సు కంపెనీ, లిమి॥
187, మౌంట్‌రోడ్. మద్రాసు.

లెప్పర్ క్యూర్ (రిజిస్టర్డు)
సవామేహము, రుజ, బొల్లి, సుఖరోగాలకు గ్యారంటీ చికిత్స
లక్ష్మీ అండ్ కో., (రిజిస్టర్డు)
H. O. వాలేరు, ఆర్. యస్.
బ్రాంచీలు:-గాంధీనగరం, బెజవాడ, పో. బా. 137, మద్రాసు.

గంటల పంచాంగం

తారణ సం॥ కార్తిక శు॥ పూర్ణిమ
1944 సం॥ అక్టోబరు 31 మంగళవారం
సం॥ పూ॥ రా 3-14 అశ్విని సా 6-8 వర్జ్యం
వ 2-23 మొ వ 3-14 మొ.
బహు॥ ప్రథమ నవంబరు 1 బుధవారం
బహు॥ ప్ర సా 6-15 ధనిష్ఠ సా 4-50 వర్జ్యం
తె 4-21 మొ 5-52 తు.

ఆంధ్రపత్రిక

తారణ సం॥ కార్తిక శు॥ పూర్ణిమ
మంగళవారము

సహకారోద్యమం

జరిగినంతకాలం యుద్ధ మిక జరగబోదు. అచిరకాలంలో యుద్ధం పరిసమాప్త మయ్యే సూచనలు కనిపిస్తూనే వున్నవి. యావత్ప్రపంచంతోబాటు, భారత దేశంలో కూడా యుద్ధానంతరం ప్రజల యొక్క సాంఘిక, ఆర్థిక జీవిత వ్యవస్థలో అనేకమైన మార్పులు రాక తప్పవు. ఈ నూతన పరిస్థితులను ఎదుర్కొటానికి ప్రభుత్వం ఎంత పాటుబడవలెనో, ప్రజలు కూడా అంతకు అంత సంసిద్ధులై వుండటం అవసరం. 25వ మద్రాసు రాష్ట్రసహకార మహాసభకు అధ్యక్షత వహించిన సర్. వి. టి. కృష్ణమాచారిగారు నుడివినట్టు భారతదేశంలో అన్నిటికంటె ప్రధాన సమస్య, జీవిత పరిమాణాన్ని వృద్ధిచెయ్యడం ఎలాగా అన్నదే. బొంబాయి పారిశ్రామికులు తలపెట్టిన 15 సంవత్సరాల ప్రణాళిక గాని, భారత ప్రభుత్వంవారు సంకల్పించిన వ్యవసాయాభివృద్ధి స్కీముగానీ—విధానంలో రెంటికి తారతమ్య మున్నప్పటికీ—పై సమస్యను పరిష్కరించేటందుకే వుద్దేశించబడినవి. ఎక్కువమంది ప్రజలకు వ్యవసాయం జీవనాధారమైవుండేంతవరకు, వ్యవసాయాభివృద్ధి ఏ ప్రణాళికలో నైనా ప్రముఖస్థానం ఆక్రమించి తీరుతుంది. ఐతే, అధ్యక్షులు సర్ కృష్ణమాచారిగారు సూచించినట్టు ప్రజల జీవిత ప్రమాణం అభివృద్ధిచెందవలెనంటే, ఒక్క వ్యవసాయమే గాదు, పరిశ్రమలు, విద్య, ఆరోగ్యం, సహకారం ఈ మొదలైన వివిధశాఖలలోనూ సర్వతోముఖమైన అభివృద్ధి జరగాలి. ఈ వివిధశాఖలకు సంబంధించిన కృషిని సమన్వయం చేసి, ఏడులక్షల గ్రామాలలో ప్రజల సుఖాధారాలను పెంపొందించే విషయంలో సహకారశాఖ ఎక్కువగా ఉపకరిస్తుందనటానికి సందేహం లేదు.

కాని, ప్రస్తుతం మన దేశంలో సహకారోద్యమం వల్ల విశేషప్రయోజనం ప్రజకు కలగటం లేదు. ఈ రాష్ట్రంలో సహకారసంఘాలు చాలా పరిమిత ప్రయోజనంతో, అంతకు తక్కువైన సాధనసంపత్తితో నిర్వహించబడుతున్నవి. పైపైపూతలు తప్ప, ప్రజల దైనందిన జీవిత సమస్యలతో ఈ వుద్యమానికే విధమైన సంబంధం లేదు అందుచేత, సహకారోద్యమం నామమాత్రంగా గాక, సజీవంగాను, ప్రజోపకారకంగానూ పనిజేయు పిలె సంటే, ఈ ఉద్యమతత్వంలో నేమీ, నిర్వహణ విధానంలో నేమీ విశేషమైన మార్పులు గావటం అవసరం. ఇందుకుగాను కేంద్ర వ్యవసాయ పరిశోధనా సంస్థవలె కేంద్రసహకారపరిశోధనా సంస్థ నొకదానిని స్థాపించవలెననిన్నీ, దీనిద్వారా వివిధ రాష్ట్రాలకు సంబంధించిన సహకార సమస్యలను సంశోధించడమున్నూ, నిపుణులనూ, సుశిక్షితులైన ప్రచారకులను తరిబీదు చేయవలెననిన్నీ అధ్యక్షులు చేసిన సూచనలు అమూల్యమైనవి. కాని, పరిశోధనా సంస్థలను స్థాపించినంత మాత్రాన్నే ప్రయోజనం వుండదు. వ్యవసాయ విషయంలో మన దేశంలో అనేక సంవత్సరాలుగ పరిశోధనలు జరుగుతూనేవున్నవి. రాష్ట్రాలలో అంతటా వీటికి సంబంధించిన శాఖలు విస్తరించినవి. కాని, ఇంతవరకు రైతుకు ఈ పరిశోధనల ప్రయోజనం లభించలేదు. తాత ముత్తాతల నాటి పాత పద్ధతులే నేటికీ మన వ్యవసాయ దారుల చేత అవలంబించబడుతున్నవి. అందుచేత, ప్రజలకు నిక్కమైన ప్రయోజనం కలగవలెనంటే వివిధశాఖలలో జరిగే పరిశోధనల ఫలితాన్ని అనుభవంలోకి తెచ్చుకునే స్థితిని ప్రజకు కలగజేయాలి. ఈ బాధ్యత ప్రభుత్వం వారిపైన వున్నది. ప్రజాసేవలో అరితేరి, దేశశ్రేయస్కర్యానికై జీవితం ధారపోయటానికి సమకట్టిన ప్రజాహిత తత్వగులను ప్రస్తుతం సహకార శాఖ ఆకర్షించడం లేదు. సహకారోద్యమ నిర్వహణంలో ప్రభుత్వంవారు అధికంగా జోక్యం కలగజేసుకోవడమే ఇందుకు కారణమో, లేక ఉద్యమంయొక్క ఆశయాదర్శాలలోనే లోపమున్నదో దీనిని చక్కగా యోచించి, ఈ లోపాన్ని సవరించడం సహకారోద్యమాభిమాను లందరియొక్క కర్తవ్యం

భారతదేశంలో వ్యవసాయం వారుడికి సంవత్సరంలో 5 మొదలు 8 నెలల వరకు పని వుండదని వ్యవసాయపు రాయలు కమిషను వారే ప్రకటించారు. కాబట్టి వ్యవసాయంతో బాటు, గ్రామవాసులు చిన్నచిన్న గృహపరిశ్రమలను అభివృద్ధి చేసుకునేటందుకై ప్రభుత్వంవారు తోడ్పడాలి. పీలైనచోట్లల్లో అంతా విద్యుచ్ఛక్తిని సరఫరా చెయ్యాలి. ఆధునిక సాధన సామగ్రిని సరఫరా చెయ్యాలి. చౌకరేట్లకు రుణాలు ఇప్పించాలి. ఈ సందర్భంలో సహకార సంఘాలు ప్రజలకు నిపుణమైన సేవచేయటానికి పీలున్నది. కాబట్టి, గృహపరిశ్రమ స్థాపనా, పరిశోధన వగైరాకు ప్రత్యేకంగా డిప్యూటీ రిజిస్ట్రారు నొకరిని నియమించవలసిందంటూ సహకార మహాసభవారు చేసిన తీర్మానాన్ని ప్రభుత్వంవారు అమలు జరపకోరుతున్నాము.

ప్రజలకు కావలసిన ఆహారధాన్యాలు, తదితర నిత్యావసరాలు మొదలైన వాటియొక్క వినిమయం సహకారసంఘాల ద్వారా జరపవలసిందంటూ మహాసభవారు చేసిన తీర్మానం చాలా ముఖ్యమైనది. క్రమమైన పద్ధతుల ద్వారా వినిమయం జరగక, దళారీదారులు హెచ్చు లాభాలు పొందజూడటం వల్ల, ప్రజలు ఎన్నెన్ని కష్టనష్టాలు అనుభవించవలసివస్తున్నదో ఒక్క ధాన్యం విషయంలో నే స్పష్టపడుతున్నది. మద్రాసులో ట్రిప్లికేను అర్బన్ కో-ఆపరేటివు సొసైటీ ద్వారా ఏర్పాటు చేసిన విధానపద్ధతినే ప్రభుత్వంవారు ఇతర సహకార సంస్థల ద్వారా జిల్లాలలో ప్రవేశపెట్టవచ్చు. ఇందుకు సిబ్బంది చాలనియెడల చాలినంతమంది ఉద్యోగులను నియమించి, ప్రజలకు కావలసిన ఆహార, వస్త్రసామగ్రి యీయస్తూ, న్యాయమైన వెలలకు అందుబాటులో వుండేట్టు చెయ్యడం ప్రభుత్వంయొక్క విధాయకం.

కాంగ్రెసువాదుల భవిష్యత్కార్యక్రమం

బొంబాయిసభలో తీర్మానాలు

బొంబాయి, అక్టోబరు 29: తమభవిష్యత్ రాజకీయ విధానాన్నీ, భవిష్య త్కార్యక్రమాన్నీ నిర్ణయిస్తూ కొన్ని తీర్మానాలను మహారాష్ట్ర, గుజరాతు, కర్ణాటక, బొంబాయి, తదితర తత్ప్రాంతీయ కాంగ్రెసు సేవకుల మహాసభవారు నేటిదినం ఇక్కడ జరిగిన తమ అంతిమ సమావేశంలో ఏకగ్రీవంగా ఆమోదించారు.

అ. భా. కాం. క. వారి 1942 తీర్మానం ఇంకా యథాప్రకారం అమలులో వున్నట్టుగానే, గాంధీగారు నిర్వహించిన కాంగ్రెసు విధానాన్ని అక్షరాలా అనుసరిస్తూ వున్నట్టుగానే సభవారు అంగీకరించారు.

కాంగ్రెసుకు సభ్యుల నేకరణ

కాంగ్రెసువారు లందరూ పెంటనే ముందుకువచ్చి, గట్టిపట్టుదలతో పూనుకొని కాంగ్రెసుకు విరివిగా, లక్షలకు లక్షల సభ్యులను చేర్పించడానికి ప్రారంభించవలెననీ, ఈ చేర్పించడానికి ఒక పరమావధి గడువు పెట్టుకోవలెననీ ఇంకొక తీర్మానంలో నిర్ధారణ చేశారు. జాతి మొత్తం తరఫున పోట్లాడడానికి కాంగ్రెసు కేమి హక్కున్నదని సవాలు చేస్తున్న పాలకశక్తులకు తగిన సమాధానం చేర్పడానికిన్ని, కాంగ్రెసు నాయకుల నందరిని జెయిళ్లలో బంధించి పెట్టియున్న సమయంలో కూడా కాంగ్రెసు ప్రజాహృదయాలను ఎంతగా చూరగొని పరిపాలిస్తున్నదో సోదాహరణంగా చూపడానికిన్ని ఇది ఇష్టపడి చాలా ఆవశ్యకమై యున్నదని సభవారి తీర్మ.

వాలంటీరు సేవాదళాలు

పల్లెత్తి బదులు చెప్పకుండా నాయకుని ఆజ్ఞలను సుగ్రీవశాసనంగా శిరసావహించే క్రమశిక్షణతో, కలగపుగేని అప్పటమైన జాతీయహృదయంతో నిండి తొణుకులాడే ఒక వాలంటీరు సేవాదళాన్ని ప్రతి కాంగ్రెసు రాష్ట్రంలోనూ స్థాపించవలెనని మరియొక తీర్మానం. కాంగ్రెసు కార్యక్రమ నిర్వహణానికే కాక ఈ కాంగ్రెసు సదస్సుల్లోనూ తమ మాతృదేశసేవ చేయడానికై తమ్ముతాము తయారుచేసుకొనే సావకాశం యువకులకొసగే కల్పించడానికి కూడా ఇది చాలా ఉపకరిస్తుందని సభవారి ఆశయం. శారీరకశిక్షణేకాక ఆధ్యాత్మిక శిక్షణకూడా ఈ సేవాదళాలకు ఇప్పించవలెనని సభవారి సంకల్పం.

బొంబాయి ప్రణాళికకు నిరసన

ప్రధాన రాజకీయ వాంఛితమైన సంపూర్ణ జాతీయ స్వాతంత్ర్య విషయాన్నుంచి ప్రజాహృదయాన్ని తప్పించే చెడు తలంపుతో ప్రభుత్వంవారు తలపెట్టుకున్న నానారకాలైన ఆర్థిక ప్రణాళికల విషయములో జాగ్రత్తగా వుండి, సావధానంగా మెలగండి అని రాష్ట్రీయ ప్రజలను కోరుతూ ఇంకొక తీర్మానం. "సదరు ప్రణాళికలన్నీ విభజించి పాలించే ప్రాచీన సంప్రదాయ ప్రకారం అమాయకులైన పల్లెటూరి ప్రజల్లో లేనిపోని కలతలు రేపెట్టడానికే ఉద్దేశింపబడినవి. అవి జాతికి చాలా హానికరాలు. బొంబాయి ప్రభుత్వమువారి పంచాదశవర్ష ప్రణాళిక కూడా ఇలాంటిదే. కాబట్టి దానిని మనం నిరసించితీరాలి. ప్రజలకు ప్రత్యక్షంగా బాధ్యత వహించిన జాతీయ ప్రభుత్వం ఒక్కటే దేశీయ ప్రజల క్షేమలాభాలకు ప్రయోజనపడే ఆర్థిక ప్రణాళికలను తయారుచేయడానికీ, నడిపి నిర్వహించడానికీ కూడా యోగ్యతగలది" అని సభవారి వివరణ.

'ఆహారపదార్థాలను నేకరించి పంపిణీ చేసే' విషయంలో ఈ రాష్ట్రప్రభుత్వం వారు అనుసరిస్తున్న విధానం ప్రజల కష్టాలు తీర్చడంబోయి ఇంకా వాటిని హెచ్చు చేస్తున్నది కాబట్టిన్నీ, అక్రమాలకు, కల్తీలకు ప్రోత్సహిస్తున్నది కాబట్టిన్నీ సదరు విధానాన్ని సాగించడానికై ప్రభుత్వంవారు ఏర్పరచిన కమిటీవారికి కాంగ్రెసువాది అయినవాడెవడూ తోడ్పడరాదని మరొక తీర్మానం.

కాంగ్రెసుకమిటీలలో ఎన్నిక పద్ధతులు వహించివుండి కూడా 1942 ఆగస్టు 8-వ తేదీనాటి అ. భా. కాం. క. తీర్మానానికి వ్యతిరేకంగా నడుచుకోవడమేకాక వ్యతిరేక ప్రచారానికి కూడా పూనుకొన్న చాలామంది రాయిష్టు, కమ్యూనిస్టుపక్ష సభ్యుల చర్యను ఖండిస్తూ, వారిపైన క్రమశిక్షణచర్య తీసుకోవలెనని ఇంకొక తీర్మానం. "సదరు ప్రణాళికలన్నీ విభజించి పాలించే ప్రాచీన సంప్రదాయ ప్రకారం అమాయకులైన పల్లెటూరి ప్రజల్లో లేనిపోని కలతలు రేపెట్టడానికే ఉద్దేశింపబడినవి. అవి జాతికి చాలా హానికరాలు. బొంబాయి ప్రభుత్వమువారి పంచాదశవర్ష ప్రణాళిక కూడా ఇలాంటిదే. కాబట్టి దానిని మనం నిరసించితీరాలి. ప్రజలకు ప్రత్యక్షంగా బాధ్యత వహించిన జాతీయ ప్రభుత్వం ఒక్కటే దేశీయ ప్రజల క్షేమలాభాలకు ప్రయోజనపడే ఆర్థిక ప్రణాళికలను తయారుచేయడానికీ, నడిపి నిర్వహించడానికీ కూడా యోగ్యతగలది" అని సభవారి వివరణ.

'ఆహారపదార్థాలను నేకరించి పంపిణీ చేసే' విషయంలో ఈ రాష్ట్రప్రభుత్వం వారు అనుసరిస్తున్న విధానం ప్రజల కష్టాలు తీర్చడంబోయి ఇంకా వాటిని హెచ్చు చేస్తున్నది కాబట్టిన్నీ, అక్రమాలకు, కల్తీలకు ప్రోత్సహిస్తున్నది కాబట్టిన్నీ సదరు విధానాన్ని సాగించడానికై ప్రభుత్వంవారు ఏర్పరచిన కమిటీవారికి కాంగ్రెసువాది అయినవాడెవడూ తోడ్పడరాదని మరొక తీర్మానం.

కాంగ్రెసుకమిటీలలో ఎన్నిక పద్ధతులు వహించివుండి కూడా 1942 ఆగస్టు 8-వ తేదీనాటి అ. భా. కాం. క. తీర్మానానికి వ్యతిరేకంగా నడుచుకోవడమేకాక వ్యతిరేక ప్రచారానికి కూడా పూనుకొన్న చాలామంది రాయిష్టు, కమ్యూనిస్టుపక్ష సభ్యుల చర్యను ఖండిస్తూ, వారిపైన క్రమశిక్షణచర్య తీసుకోవలెనని ఇంకొక తీర్మానం.

ఖాదీ, గ్రామోద్యోగము, శాంతిమాసంఘము, హిందూస్థానీ ప్రచారము మొదలైన కాంగ్రెసునిర్మాణ కార్యములను ఇకనైనా శ్రద్ధగట్టి నెరవేర్చడానికి నడుము కట్టవలెనని కాంగ్రెసువారుల నందరినీ కోరుతూ మరొక తీర్మాన.

కస్తూరిబా స్మారకనిధి

ఆంధ్రరాష్ట్రకమిటీ ఎన్నిక

బెజవాడ, అక్టోబరు 29: బులుసు సాంబమూర్తిగారి అధ్యక్షతక్రింద ఈ దినం సాయంత్రము బెజవాడలో నల్లపల్లి రాజాగారి బంగళాలో ఆంధ్రరాష్ట్ర కస్తూరిబా నిధి కమిటీ సమావేశము జరిగింది. శ్రీమతి దుర్గాబాయి గారు కార్యదర్శి పోస్టు సభ్యులకు విన్నవించారు. సభకు చాలమంది ప్రముఖులు కస్తూరిబానిధి వసూళ్లయందు ఉత్సాహముతో పనిచేసిన తదితరజిల్లా ప్రముఖులు ప్రముఖరాండ్రు వచ్చారు. ఆంధ్రరాష్ట్రమునుండి కస్తూరిబానిధికి రు 523322-6-10 లు వసూలైనవని కార్యదర్శిగారు సభ్యులకు విన్నవించారు. ఆంధ్రరాష్ట్రమంతటిలో క్రిష్ణాజిల్లాలో యెక్కువధనము వసూలు కావడినందున ఆ జిల్లాలోని దాతల నగ్గడించుచు కార్యదర్శిగారు తమ నివేదికయందు ప్రశంసించారు.

కొత్తకమిటీ యెన్నికల విషయమై సాంబమూర్తిగారు యెటువంటి వారిని యెన్నుకోవాలో యెంతమంది స్త్రీలుండాలో, నిధియొక్క ఆదర్శాలేమిటో సదస్యులకు విపులంగా యెరుకపర్చారు.

ఈ క్రిందివారిని యేకగ్రీవంగా ఆంధ్రరాష్ట్ర కస్తూరిబానిధి కార్యవర్గంగా యెన్నుకొన్నారు.

బులుసు సాంబమూర్తిగారు (అధ్యక్షుడు) శ్రీమతి గుమ్మిడిదల దుర్గాబాయమ్మ (కార్యదర్శిని) పర్వతనేని బ్రహ్మయ్య చౌదరి మద్రాసు (కోశాధికారి) శ్రీమతి రామసుబ్బమ్మగారు (కడప) కల్లూరు సుబ్బారావుగారు (హిందూపురం) డా॥ జి. కోమేశ్వరమ్మగారు (రాజమండ్రి), అడుసుమిల్లి గోపాలకృష్ణయ్యగారు తుమ్మల దుర్గాంబగారు (వినయాశ్రమం గుంటూరుజిల్లా) గోగినేని భారతీదేవి రంగాగారు (నిడుబ్రోలు) తల్లా ప్రగడ ప్రకాశరాయుడుగారు (నిడదవోలు).

యెన్నికలైపోయినతరువాత కల్లూరు సుబ్బారావుగారు నిధి వసూళ్ల విషయంలో సాంబమూర్తిగారు వృద్ధాప్యములో కండ్లు సరిగా కనిపడకపోయినా అయిదులక్షల రూపాయలుపైన వసూలుచేసి నందుకు కృతజ్ఞతను వెలిబుచ్చిరి. క్రిష్ణాజిల్లావారు అన్నిటి యందు ఉన్నతులు కాబట్టి క్రిష్ణాజిల్లాకు నిధివసూళ్లలో ప్రథమస్థానము రావటము ఆశ్చర్యము లేదనియూ ముఖ్యముగా ఈజిల్లాలో అడుసుమిల్లి గోపాలక్రిష్ణయ్యగారు అన్ని క్రమలోర్చి తిరిగి వసూళ్లుచేయడము ప్రశంసించాల్సదని చెప్పిరి.

కస్తూరిబా నిధికి మీటింగుకు వచ్చిన వారందరికీ చల్లపల్లి రాజాగారు విందునూ సాయంత్రము ఫలాహారములను యిచ్చి సత్కరించిరి.

ఆంధ్రదేశమునందు జిల్లాలవారీగా కస్తూరిబానిధికి నిన్నటివరకు వసూలైన మొత్తములు :

క్రిష్ణాజిల్లా	రు. 172837-13-3
అనంతపురం	84301-10-0
బళ్లారి	8829-0-0
చిత్తూరు	24000-0-0
కడప	2370-0-0
తూర్పు గోదావరి	58705-0-0
గుంటూరు	34423-0-0
కర్నూలు	8230-0-0
మద్రాసు	9774-0-0
నెల్లూరు	25112-0-0
విశాఖపట్నం	64751-0-0
పడమటి గోదావరి	16988-0-0

డా॥ లక్ష్మీపతిగారి సూచన

కస్తూరిబానిధి వినియోగమును గురించి అ. భా. ఆయుర్వేద మహామండలి అధ్యక్షులైన డా॥ ఆచంట లక్ష్మీపతిగారు ఇట్లు చెప్పుచున్నారు: కస్తూరిబా ఆయుర్వేద వైద్యము ఎడల అభిమానము కలది కాబట్టి, ఆయుర్వేద పద్ధతులమీద, గ్రామములలో ఆసుపత్రులు, ప్రసూతిగృహములు, చికిత్సాలయములు స్థాపించుటకు ఆనాడ స్మారకనిధిని వినియోగించవలెను. అలాగే ఆనాడ పేర స్థాపించబడే విద్యాలయములలో, ఆరోగ్యమును పెంపొందించే ప్రాథమిక విద్యను, గృహములలో నిత్యకృత్యవైద్యమునకు అనుకూలముగా యుండే ఆయుర్వేద విద్యను తప్పనిసరిగా నేర్పవలెను.

తూర్పు గోదావరిజిల్లా ట్రస్టుబోర్డు ఎన్నిక

రాజమహేంద్రవరము, అక్టోబరు 28:- కస్తూరిబాయి స్మారకనిధికి తూర్పు గోదావరిజిల్లాలో 58,705-1 9 రూపాయలు వసూలయినవి.

నిన్న సాయంకాలము, రాజమహేంద్రవరములో, ఆంధ్ర ప్రదేశానికి వారి కార్యాలయములో, తూర్పు గోదావరి జిల్లా కస్తూరిబా జాతీయ స్మారక నిధి సంఘసభ జరిగెను. ఈ సభకు శ్రీయులుసు సాంబమూర్తిగారు అధ్యక్షత వహించిరి. పూర్తిగా స్త్రీలతో కూడిన ట్రస్టుబోర్డుకు సభ్యులను ఏర్పాటుచేసిరి.

ట్రస్టుబోర్డు సభ్యులు: శ్రీమతి నాళం సుశీలమ్మగారు అధ్యక్షురాలు, శ్రీమతి గరికిపాటి కరుణమ్మగారు - కార్యదర్శిని, శ్రీమతి వేమగంటి పాపాయమ్మగారు కోశాధిపతి, డాక్టరు యస్. లక్ష్మీగారు, డాక్టరు కస్తూరి రామలక్ష్మమ్మగారు, శ్రీమతి బత్తుల కామాక్షమ్మగారు, శ్రీమతి సి. చంద్రమతిగారు, శ్రీమతి చేబియ్యా సోమిదేవమ్మగారు, శ్రీమతి పింజమూరి వెంకటరత్నమ్మగారు, శ్రీమతి చాగంటి శేషగిరమ్మగారు. (స్వ. వి.)

ప. గో. జిల్లాకమిటీ

ఏలూరు, అక్టోబరు 28: ప. గోదావరి జిల్లాలో వసూలైన కస్తూరిబాయి స్మారక నిధి నిర్వహణము కొరకొక సంఘమేర్పరుచుటకు నిధి వసూలు చేసిన సేవకులు, దాతలు, అభిమానుల సమావేశ మొకటి నేటి మధ్యాహ్నము ఏలూరునందు శ్రీదుగ్గిరాల రాజశేఖర రావుగారి అధ్యక్షతన సమావేశమై, ఈ క్రిందివారిని సంఘముగ నియమించిరి.

అధ్యక్షులు: శ్రీ తుమ్మలపల్లి వీరభద్రంగారు, కార్యదర్శి: శ్రీ దుగ్గిరాల రాజశేఖర రావుగారు, కోశాధికారి శ్రీ వీరమామనేని వెంకటనారాయణగారు. సభ్యులు శ్రీ తల్లాప్రగడ ప్రకాశరాయుడు, శ్రీ గొట్టుముక్కల వెంకన్న, శ్రీమతి మూల్పూరు చుక్కమ్మ, శ్రీమతి చుండూరు రత్నమ్మ శ్రీమతి దేవులపల్లి సత్యవతమ్మగార్లు.

తరువాత నిధి వినియోగమునకు కొన్ని సూచనలు రాష్ట్రసంఘమునకు శిఫార్సు చేయబడెను. (స్వ. వి.)

కృష్ణాజిల్లా కస్తూరిబా కమిటీ

బెజవాడ, అక్టోబరు 29: నేడు ఉదయము కృష్ణాజిల్లా కస్తూరిబా స్మారకనిధి సంఘము, శ్రీ చల్లపల్లి రాజావారి అధ్యక్షతక్రింద శ్రీ చల్లపల్లి రాజావారి బంగళాలో సమావేశమైరి. రాష్ట్రీయసంఘ అధ్యక్షుడు శ్రీ బులుసు సాంబమూర్తిగారు, శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారు హాజరైరి. కృష్ణాజిల్లా కస్తూరిబా సంఘానికి యీదిగువారిని ఎన్నుకొనిరి:

చల్లపల్లి రాజావారు అధ్యక్షులు శ్రీ కె. ఎల్. నరసింహారావు, సెక్రెటరీ, శ్రీ అడుసుమిల్లి గోపాలకృష్ణయ్య, ఖజానాదారుడు. శ్రీమతి వల్లభనేని శీలామహాలక్ష్మమ్మ, శ్రీమతి గోపరాజు సరస్వతమ్మ, శ్రీమతి పెద్దాడ సరస్వతమ్మ శ్రీ ఎర్నేని చలమయ్య, నరజ, శ్రీ ఎర్నేని లక్ష్మీనారాయణ, శ్రీ గారపాటి వెంకటసుబ్బయ్య, శ్రీ కొమ్ము శ్యామలా దేవి.

రస్సెల్ అభిప్రాయం

1 వ పేజీ తరువాయి

మున బ్రిటిషు పత్రికా విలేఖరులును, రాజకీయ పెత్తందారులు ఏదోఒక పక్షము వహించు వైఖరిని ఆయన యెంకమాత్రము ఆమోదింపలేదు. పాకిస్థాను విషయమై ఆంగ్లేయులు అభిప్రాయములు కలిగియుండుట కేవలము అధికప్రసంగమని ఆయన కొట్టివక్కాణించెను. ఐనను, 'ఒకరు మరియొకరి హక్కులను గౌరవింపవలెను. భారతీయులు ఒండొరుల హక్కులను గౌరవింపవలెను' అను సామాన్య సూత్రమును ఆయన నిర్వచించెను.

తాను అమెరికా వెళ్లి అచ్చట దీర్ఘకాలము నివసించిన సమయమున భారతదేశ విషయమునను, భారత స్వాతంత్ర్యాకాంక్షత విషయమునను తన అభిప్రాయములు మారెనను సూచనను సంపూర్ణముగా తిరస్కరించుచు ఆయన యిట్లు చెప్పెను. "భారతదేశమువిషయమై నా వైఖరి యెంతమాత్రమును మారలేదు. మారెనను వార్తలను మీరు నమ్మరాదు. బ్రిటిషువారి విధానము నా కంట్రోలులో నున్నయెడల "జపాను యుద్ధము ముగిసినతరువాత ఒకానొక తేదీన మేము వెడలిపోవుదమని ప్రకటించుచున్నాము. కాంగ్రెసువారు, ముస్లిమ్ లీగువారు, ఇతరులు మీకు యిష్టమువచ్చిన యేర్పాట్లు చేసికొనవలెను. ఇదిగో! ఈ తారీఖున మేము దేశమునుండి వెళ్లిపోవ సన్నాహములు చేసికొనుచున్నాము. భవిష్యత్తుకు మీరే కర్తలు' అని ప్రకటించెదివాడను' అని ఆయన చెప్పెను.

భారతదేశములో అంతఃకలహములను వారించుటకు ఒక అంతర్జాతీయసంస్థ కథికారమొసంగవలెనని ఆయన ఒకసారి గావించియుండిన సూచన విషయమై నేను ప్రశ్నింపగా ఆయన యిట్లు చెప్పెను: భారతదేశమునకు ఇంగ్లండుకు సంబంధించిన ఈ ఒక్క విషయమునుగూర్చి మాత్రమే గాక ప్రపంచ శాంతికి సంబంధించిన సమస్యలనుగూర్చి నేను ఆలోచించుచున్నాను. విదేశ యుద్ధములను మాత్రమే గాక అంతర్యుద్ధములనుగూడ మేము వారించెదము' అని నిజమైన అంతర్జాతీయసంస్థ చెప్పగలిగి యుండవలెను. దానికి అవసరమైతే సైనికబల ముండవలెను. మార్పు సక్రమసద్ధతులలో జరుగవలెనని అది పట్టుబట్టవలెను. ఇట్లు చేసిన యెడల భారతదేశముయొక్క విచక్షణ చూపినవారగుదురని తలపరాదు. ఇంగ్లాండునేను, అమెరికాలోను, ఇతర దేశములలోను జోక్యము కలిగించుకొను యిట్టి అధికారమే ఈ సంస్థకు వుండును.

ఇదు విషయమై అమెరికావారి అభిప్రాయములను గూర్చి తన భావములను బహిరంగపరచెనని రస్సెలుగారు ఈ క్రిందివిధముగా చెప్పిరి: భారతదేశములో నుండుటకు బ్రిటనకు యెట్టిహక్కు లేదని అమెరికనులలో చాలమంది తలచుచున్నారు. ఇమిస్త్రీ అతి సుకరమైనదని వారు తలచుచున్నారు. కాని యితర జేములు సామ్రాజ్యతత్త్వము అవగించుకొనుట సులభము.

అమెరికావారు కల్పించుకొందురు

బ్రిటిషు భారతదేశముతో ఒకబంధికత్వము విషయమై ఈ తిరోత్తర అమెరికా కల్పించుకొనునని జోస్యము చెప్పుచు రస్సెలుగారిట్లనిరి: అమెరికావారు బహిరంగముగా కల్పించుకొనకపోవచ్చును. కాని 1921 సం॥

శ్రీ లక్ష్మీదుర్గా డైమండ్ వర్క్స్
చెన్నై వజ్రములు
ఉన్నతమైన తయారీంపు.
యిన్ వెంటర్స్:
చెన్నై రాధాకృష్ణన్ & కంపెనీ,
పెద్దబజారు, తిరుచినాపల్లి

గర్భముతోనున్నప్పుడు సహాయము

చాలామంది గర్భిణీ స్త్రీలు, వికారము, వాంతులు మొదలైన చలిర్లవలన ఆకలి తగ్గుట, విరేచనబద్ధకము, పసరు, పండ్లు పుచ్చుట అను అశేక బాధలు పడుదురు. వీటి అన్నింటికి కారణము గర్భములోని బిడ్డ యొక్క అవసరములను బట్టి తల్లియొక్క శరీరములో కలుగు మార్పులే!

ఈ బాధల కన్నింటికిని ఫిలిప్సు మిల్కు ఆఫ్ మెగ్నీషియాను (Phillip's milk of Magnesia) వాడవలసినదని డాక్టర్లు గట్టిగా సిఫారసుచేయుచున్నారు. ఈమందు కడుపులోకూడుకొని వికారములను కలిగించుచున్న ఆమ్లమును(Acid)కడుపులోఅపాయకరమైన ఏవిధమును వాయువును (Gas) కలుగనీయకుండా అన్నివికారములను కట్టించివేయును

ఫిలిప్సు మిల్కు ఆఫ్ మెగ్నీషియా పేరును మెల్లగా కడిపి సరియైన స్థితిలో పెట్టి బాధ లేకుండా విరేచనములను కలిగించుమంచిమందు. జీర్ణకోశమును చక్కబరచి శరీరస్థితిని బాగుపరచగలదు. పండ్లు తోముకొనుటకు వుపయోగించినచో నోటిలోనుండు పండ్లను చెరుచుచున్న ఆమ్లమును తక్షణమే విరుచును. ఫిలిప్సు ఏవిధమైన అపాయము అలస్యము లేకుండా బిడ్డయొక్కయు తల్లి యొక్కయు ఆరోగ్యమును కాపాడును.

అన్ని మంచి దుకాణములలోను సిసాలవద్దను 4 కొన్సుల సీసాలలోను 12 కొన్సుల సీసాలలోను దొరకగలదు. మంచి వాడగల మోతాదులకూడా దొరుకును. ముఖ్యముగా గర్భిణి స్త్రీలకు యత్కించిత ఉపయోగము. నోటిలో వేసుకొనగానే కరిగిపోయి బరువులను కట్టించును. M-33-V

కుమారా... నేను నిన్ను గురించి గర్వపడుతున్నాను. ఒక యిండియన్ ఎయిర్ ఫోర్సు పైలట్ యొక్క "వింగ్సు" నీవు ధరించుకొన్నందులకు గర్వించుచున్నాను. జపానీయులనుండి భారతదేశమును రక్షించుటలో నీవు సాయపడుతున్నందులకు గర్వపడుతున్నాను. యుద్ధానంతరము, పౌరసంబంధమైన విమానయానములో రాగల అవకాశములకు నీవు తగుదువని యెరింగి ఆనందించుచున్నాను. ఆకాశములో నీవలె ధైర్యముగా యెగురుటకు యితర తలిదండ్రులుగూడ తమ కుమారులకు ప్రోత్సాహ మొసగెదరని కోరుచున్నాను

17½ మొదలు 28 సం॥ల లోపు వయస్సు గల అభ్యర్థులు ఐ. ఎ. ఎఫ్ లో ఆఫీసర్ కాడెట్సుగా చేరుదురు. వారికి రోజుకు రు 5-4 లున్ను వివాహితులైనచో నెలకు రు 55/-లున్ను ఇవ్వబడును. నివాసవసతి, భోజనము దంతచికిత్స, వైద్యచికిత్స ఉచితము. విమానమును నడపుటలో యెలిమెంటరీ ట్రేయినింగు జయప్రదముగా పూర్తి చేసినవారు నెలకు రు 405/-ల జీతముమీద ప్రొబేషనరీ కమీషన్డ ఆఫ్టింగు పైలట్ ఆఫీసరుగా నియమింపబడుదురు. ఆ ప్రొబేషనరీ కాలము యైనతరువాత, నెలకు రు 490/-ల జీతముమీద పైలట్ ఆఫీసరుగా నియమింపబడెదరు. ఆరు నెలలు లృష్టికరముగా పనిచేసిన తరువాత, నెలకు రు 580/-ల జీతముమీద ఫ్లయింగు ఆఫీసరుగా నియమింపబడుదురు. తరువాత ప్రమోషను, కన శక్తి సామర్థ్యములమీదను, యెస్టాబ్లిషుమెంటులో ఖాళీలు వచ్చినదాని మీదను ఆధారపడి యుండును. వివాహితులకు హెచ్చు జీతము యివ్వబడును.

I A. F. Z. 2290 దరఖాస్తు ఫారము యేరిక్రూటింగు ఆఫీసులో నైనా, పోలీసు కమీషనరు, ప్రావిన్షియల్ సెలెక్షన్ బోర్డు సెక్రటరీ, లోకల్ డిస్ట్రిక్టు మేజిస్ట్రేటుల వద్ద నైనా దొరకును.

ఐ. ఎ. ఎఫ్. లో చేరి విమానము నందు పనిచేయుము.

Fly with the I.A.F.

936

ఏ ప్రాంతము: సెక్రటరీ. ప్రావిన్షియల్ బోర్డు. సెనేట్, హౌస్, చేపాక్, ట్రిప్లికేన్, మద్రాస్.

ఉ. వి. జిల్లాకాంగ్రెసు వాదులసభ

కమ్యూనిస్టులను చేర్చుకొన కూడదని నిర్ణయము

శ్రీకాకుళం, అక్టోబరు 27: 26 తేదీని కాశీబుగ్గలో, ఉత్తరవిశాఖజిల్లాలోని కాంగ్రెసు వర్కరులు సుమారు 50 మంది శ్రీ రొక్కం రామమూర్తినాయుడుగారి అధ్యక్షతను సమావేశమై శ్రీమతి కస్తూరిబా మృతికి కరుణాకరం సుబ్బారావు కర్మేని రామదాసు యశ్శోయి సన్నయ్య, సింహాద్రి సూర్యనారాయణగార్ల సర్దారాదులు నారాయణరావుగారిమరణమునకు చింతిల్లుము వారికుటుంబములకు యీసభవారు సానుభూతి తెల్పుచున్నారు.

భారతజాతీయోద్యమ నాయకుడు శ్రీ మహాత్మాగాంధీజీ నాయకత్వమునపట్ల యీ సభవారు తమ సంపూర్ణవిశ్వాసమును వెలిబుచ్చిరి.

భారతజాతీయ కాంగ్రెసు నిర్మాణ కార్యక్రమమును కొనసాగించుటకు కాంగ్రెసు వారుల సంఘమును నిర్మించుటకు యీ సభవారు తీర్మానించిరి.

దానిలో కమ్యూనిస్టుపార్టీ, రాడికల్ డెమాక్రటిక్ పార్టీలకు స్థానములేదని నిశ్చయించిరి.

ఈ ఉత్తర విశాఖజిల్లా కాంగ్రెసువాదుల సంఘమువారు యీ క్రింది కార్యకర్తలను యెన్నుకోవడమైనది.

(1) అధ్యక్షులు: గేదెల చంద్రయ్యనాయుడుగారు,

(2) ఉపాధ్యక్షులు: బెందాళ గవరయ్యగారు,

(3) (4) కార్యదర్శులు: రొక్కం రామమూర్తినాయుడు, పి. పుండరీకాక్షాచారిగార్లు.

ఇందు సభ్యులుగా అర్హులైనవారిని నిర్ణయించుటకు యీ కమిటీకి అధికార మివ్వడమైనది

ఆంధ్రకాంగ్రెసువాదుల కర్తవ్యం

గుమ్మిడివల సుబ్బారావు

"కాంగ్రెసువాదులకర్తవ్యం"నుగురించి 'ఆంధ్రపత్రిక' ప్రాసిన ప్రధాన వ్యాసము చదివేను. అందులో అఖండ పేరాలో ఆంధ్ర కాంగ్రెసువాదుల కిచ్చిన హితవు ప్రశంసనీయము. నిర్మాణ కార్యక్రమంతోపాటు ఆహారసమస్య, ప్రజారక్షణ మున్నగు పనులకుకూడా పిలుపునూనుకోవడం అవసరమే. ఇవన్నీ కాకుండా, ఆంధ్రరాష్ట్ర సమస్యను గూర్చిన్నీ వీరు శ్రద్ధ వహించాలి. నిన్న బెజవాడలో జరిగిన పౌరసభలో తీర్మానించిన విధముగా ఆంధ్రశాసనసభ్యులు, సెనెటర్లు, మహాసభా కార్యకర్తలుగారు అంతా కలిసి, సమష్టిగా రాయలసీమ, సర్కార్లవారు రుథయూటకు సమ్మతముగా నుండేలాను ఆంధ్రయూనివర్శిటీట్రస్టు మార్చేస్తే వీరు గొప్పపని చేసినవారవుతారు.

కాని ఒక్క సలహామాత్రం యివ్వాలి 1942 ఆగస్టు తీర్మానాన్ని పునరుద్ధరించడానికి వీరు కృషిచెయ్యకూడదు. అట్లా చేస్తే వీరు దేశంలో విశ్వాసాన్ని తావు యివ్వడమే కాకుండా, ముందు ముందు స్థానికసంస్థలు మున్నగువానిలో యెన్నికలకు నిల్వడానికి కూడా అటంకములు తటస్థించవచ్చును. ఆ తీర్మానము అప్పుడే కాలదోషము నందెనని శ్రీ గాంధీ మహాత్మునివచనము మన మందరము జ్ఞాపకముంచుకొనవలసినదే,

వారణాసి రామసుబ్బయ్యశాస్త్రిలవారి ఆరాధన ఉత్సవములు

శ్రీ రామసుబ్బయ్యశాస్త్రిలవారి సంగీతవిద్వత్తు సెలుగని పారుండరు. వారు దివంగతులయి సుమారు 25 వంత్సరములైనది. మే మెస్పటి నుండి యోశాస్త్రిలవారి ఆరాధనోత్సవములు చేయుతలంపు గలిగియు ఆంధ్రదేశమున గల విద్వాంసులేమైన ఈ కార్యమునకు పూనుకొనరా యని వేచియుంటిమి. ఇటీవల కొందరు మిత్రులు శ్రీశాస్త్రిలవారి ఉత్సవములు చేయ ప్రోత్సహించుటచే తలపెట్టితిమి. గాన శ్రీ శాస్త్రిలవారి యుత్సవములను, సంగీతవిద్వాంసు లెల్లరు చేయూతని స్వీకరించవలసి నమ్ముచున్నాము. శ్రీ శాస్త్రిలవారి శిష్యబృందము గూడ శ్రద్ధగా పని నెరవేర్చ ప్రార్థన. ఉత్సవము కుదిరినగా విరాళములను పంపప్రార్థన. విరాళములను జనవరిలోగా పంపగోరిన అని పొన్నారు, గుంటూరు జిల్లానుండి శతతాళధాని చల్లాపిచ్చయ్యశాస్త్రి, లయబ్రహ్మ స్వరకళానిధి తాడిగడప శేషయ్యగార్లు ప్రాయుచున్నారు.

చేతా సత్యనారాయణగారి విడుదల

తాడేపల్లిగూడెం, అక్టోబరు 25: 1942 సం॥ ఆగస్టు అల్లరుల సందర్భములో శిక్షింపబడిన చేతా సత్యనారాయణరెడ్డిగారు తమ శిక్షాకాలమును అనుభవించి విడుదలై వచ్చిరి. (స్వ. వి.)

క్షామనిధి అపహరణం

ఆదవాని అప్పీళ్లపై బళ్లారిజడ్జీ తీర్పు

"సత్కాలచర్య గైకొనలేదు"

బళ్లారి, అక్టోబరు 27: 1943 సం॥ ఆదవానితాలూకాలో నుండిన ప్రభుత్వ క్షామనివారణ మకాయులకు చిన్నకొత్తిలి, చిలకందోణలలో కృత్రిమపు జనాభా పట్టీలను చూపి, క్షామనివారణద్రవ్యమును అపహరించిరని 409, 109 ఐ. పి. సి ప్రకారము నేరుబడిన 34 కేసులలో దాఖలు చేయబడిన అప్పీళ్ళపై బళ్లారిలో జడ్జిగారు గురువారం తీర్పుచెప్పిరి. చార్జి ఆఫీసరగు రంగనాథాచారికి సీనియర్ వర్కు ఏకౌంటు మురుగయ్యకును, విధింపబడిన 8 నెలల కఠినవర్కుమును ఖాయము చేసిరి. రూ 50 జుల్మానాకూడా ఖాయము చేయబడెను. మిగిలిన 43 మందిలో 18 మందిపై నేరము రద్దుగావింపబడెను. మిగిలిన అప్పీలు దారులపై శిక్షలు కొలదిమార్పులు కావింపబడెను. పి. డబ్లు. డి. ఆఫీసరైన వైద్యనాథయ్యర్ గారు 10-8-43 నాడు నాలుగు గ్యాంగులను కనిపించుటలేదనియు, 11,500 మందికి బదులు 7,114 మందిమాత్రమే జనముండిరనియు, 1698 నిరాధారులకు బదులు 540 మందే కన్పించిరనియు, కావించిన నివేదికపై 30-9-43న కలెక్టరుగారు పోలీసువారికి ఫిర్యాదు నిచ్చిరనియు, వెంటనే తగుచర్య తీసికొని యుండలేదనియు, ముఖ్యులైన కలెక్టరుగాని, లేదన్యాయ డివిజనల్ ఆఫీసరుగారి సాక్షులుగా రాక, యీ మకాయులలో పనిచేస్తూవుండి తప్పులు కనిపెట్టినటువంటి, పి. డబ్లు. డి. కి చెందిన రామమోహనరావుగారిని ప్రాసిక్యూషనువారు తమ ప్రధానసాక్షిగా విచారించుటచేత, అసందిగ్ధమగు పరిస్థితి ఏర్పడినదనియు, 1 నుండి 9 ఆగస్టువరకూ చిన్నకొత్తిలికి మకాయులో పనీలేకుబట్వాడా అసలే జరిగి యుండలేదనియు, యీ మకాయులకుగాను మొత్తము రూ 2 రికి లక్షల ఖర్చు చూపెట్టబడెననియు, శీఘ్రముగా చర్యగైకొని యుండినచో, మహాఘోరమగు యీ అపహరణము రంతయొక్క కట్ర బయటపడి, తగిన సాక్ష్యము కొరకి యుండెడిదియు జడ్జిగారు తమ తీర్పులో ఏకిరి. స్వ. వి.

రాజంపేట తాలూకాంధ్రమహాసభ

పుల్లంపేట, అక్టోబరు 26: రాజంపేట తాలూకా ఆంధ్రమహాసభ ఇక్కడ నిన్న శ్రీశాంత లింగేశ్వర దేవాలయమున శ్రీమతి కె. రామసుబ్బమ్మగారి అధ్యక్షతను జరిగినది.

శ్రీ హరిసర్వోత్తమ రావుగారు సభను ప్రారంభించుచు ఆంధ్రులందరు మహాసభయందు సభ్యులుగా చేరి యేకకంఠముతో ఆంధ్రరాష్ట్రము కావలయునని ప్రభుత్వమువారిని కోరవలసినదిగా హెచ్చరించిరి.

శ్రీమతి కె. రామసుబ్బమ్మగారు ఆంధ్రులకు జరగుచున్న అన్యాయములను వివరించి ప్రభుత్వము రుథాప్రయుక్త రాష్ట్రములు ఏర్పడుచ కలయునని శ్రీ కేసరి ఆదివారాయణశర్మ శ్రీ వి. రామన్ శ్రీయం. వి. సుబ్రహ్మణ్యం శ్రీ ఎ. వెంకట్రామయ్య శ్రీ డా॥ వి. రామచంద్రమూర్తి, శ్రీ జిద్దీ పిచ్చయ్యగార్లు ఆంధ్రరాష్ట్రమునుగురించి మాటలాడినారు.

కార్యదర్శి చూపాల శేషయ్యగారి అభిరందనముతో సభ ముగిసెను.

విశాఖజిల్లా పోలీసుశాఖ

మదరాసు, అక్టోబరు 29: విశాఖపట్నం జిల్లాలోని పోలీసుశాఖను రెండుగా విభజించి, ఉత్తరవిశాఖజిల్లా కొకజిల్లా సూపర్నింటెండెంటు, దక్షిణవిశాఖజిల్లా కొక సూపర్నింటెండెంటు వేరువేరగ నియమించు సూచనను మదరాసు ప్రభుత్వంవారు అంగీకరించిరని తూర్పు తెలియుచున్నది. ఉత్తరవిశాఖజిల్లా సూపర్నింటెండెంటుగా కార్యాలయం ఏర్పాటులో నుండాలో యిక నిర్ణయం కాలేదు.

అంతర్జాతీయసహకారజయంతి ఉత్సవము

రాజమహేంద్రవరము, అక్టోబరు 27: ఆంధ్రదేశ కోఆపరేటివు యూనియను ప్రధానకార్యదర్శులు శ్రీయుతుల వరదప్పగారు 22 వ అంతర్జాతీయ సహకారజయంతి ఉత్సవమును ఆంధ్రదేశమందలి అన్ని సహకారసంస్థలు నడుపుచున్నదని తేదీని జరుపవలెననియు, యీ సందర్భమున బహిరంగసభలు, ఉత్సవములు శక్తి వంచనలేకుండా జరపవలెనని కోరుచున్నారు.

ఆంధ్రరాష్ట్రపత్రికారచయితల సంఘము

రాజమహేంద్రవరము, అక్టోబరు 27: నేడిచట "హిందూ" పత్రికా సంపాదకులు శ్రీ కోటబాలరాజు రామారావుగారు ఆంధ్రరాష్ట్రపత్రికారచయితల సంఘమునకు అధ్యక్షులుగా నుండుటకు దయతో నంగీకరించిరి. (స్వ. వి.)

ట్రాఫిక్ బోర్డులో ప్రాతినిధ్యం కావాలి

ఆంధ్రమోటారు ట్రాన్స్‌పోర్టుల కోర్కెలు

(స్వకీయవిలేఖరి)

బెజవాడ, అక్టోబరు 27: ప్రథమ ఆంధ్రరాష్ట్ర మోటారు ట్రాన్సుపోర్టరుల సభ మొన్న సమావేశమై ఈ క్రింది తీర్మానము లను గానించిరి.

ఈ క్రింది వారి అకాలమరణములకు సానుభూతి తెల్పుచూ ఆంధ్రదేశములో వారు మోటారు రవాణాకు చేసినసేవ నగ్గడించుచూ తీర్మానము గానించిరి. కె. సత్యనారాయణగారు, బి. సీతారామయ్యగారు, జన్ను గోవిందరాజులుగారు, (బందరు), కె. రామచంద్రరావుగారు, డి. సుబ్బారావు, (చీరాల) మహమ్మదు నులేమాను సాహెబుగార్లు.

లాహోరులో జరిగిన అఖిల భారత మోటారు యూనియను కౌన్సిలెన్సువారు నిర్దేశించిన పద్ధతులను, ఉద్దేశములను ఆంధ్రరాష్ట్ర మోటారు ట్రాన్సుపోర్టు సమావేశములు బలపరుచుచూ తీర్మానించిరి.

ప్రభుత్వము వారి అండచూసుకొని రైల్వే కంపెనీలు రోడ్డు మీదకూడా మోటారు ట్రాన్సుపోర్టును వారి ఆధ్వర్యముక్రింద నడుపబలే నని ఉద్దేశించి పన్నుగడ పన్నుచున్నారని యూ, అలాచేయడము ప్రజాసౌకర్యమునకు, రాజకీయ ఆర్థికనీతికి భంగకరమే కాకుండా, ప్రస్తుతము మోటారు రవాణా వ్యాపారస్థులకు, చాలమంది ఆధారపడియున్న అనేక వేల కుటుంబములకు చాలా నష్ట మనియూ, రైల్వే కంపెనీల పలుకుబడికి కేంద్రప్రభుత్వమువారు యేమాత్రము చేయూత నీయగూడదనియూ, రైల్వే బోర్డు నేడు ఈ విధ్వంసకరమైన పద్ధతిని మానివేయుటకు యిండియా గవర్నమెంటును కోరుచూ తీర్మానించిరి.

కొన్ని జిల్లాబోర్డులు తమకున్న పనిని తాము చూచుకొనక మోటారు రవాణాను కూడా వారికిందికి తీసికొని వ్యాపారము చేయవలెనని తలచుచున్నట్లు తెలియుచున్నది. ఆ ప్రయత్నములకు దోహదము యివ్వకద్దని రాష్ట్రప్రభుత్వములను కోరుచూ తీర్మానించిరి.

మోటార్లపన్ కావలసిన బొగ్గురుపుక్కలంగా సరఫరాచేయవలెననియూ, బొగ్గుబాగా తయారుచేసే ప్రదేశములనుండి మోటార్లవారు తెచ్చుకొనునటు జిల్లాఅధికారులు సౌకర్యములు కలుగజేయవలె ననియూ బొగ్గుదొరకక యిబ్బందిగా వున్నప్పుడు పెట్రోలు యెక్కువగా యిచ్చేయేర్పాట్లయినను చేయవలె నని జిల్లా అధికారలను కోరుచూ తీర్మానించిరి.

జిల్లాట్రాఫిక్కు బోర్డులోను, రీజినలు ట్రాఫిక్కు బోర్డులోను, రాష్ట్రట్రాఫికు బోర్డునందు మోటారురవాణావ్యాపారస్థులకు ప్రాతినిధ్య మీయవలెనని ప్రభుత్వమువారిని కోరుచూ తీర్మానించిరి

అధికారులు మోటారు రవాణా వ్యాపారస్థులకు అమర్యాదగాను, అగౌరవముగాను చూచుటను నిరసించుచూ తీర్మానించిరి.

ఆంధ్రరాష్ట్రమోటారు ట్రాన్సుపోర్టరుల సంఘమువారిపున జరపవలసిన పనులను తీర్మానించిరి.

ఆంధ్రరాష్ట్ర మోటారు ట్రాన్సుపోర్టు సంఘమునకు ఈ క్రిందివారిని వచ్చేసంవత్సరమునకు కార్యవర్గసంఘ సభ్యులుగా యెన్నుకొనిరి

అధ్యక్షులు: సి. విద్యాసాగరయ్యగారు.

ఉపాధ్యక్షులు: గట్టు సుబ్బారావు (రాజమండ్రి), ఘంటా కృష్ణారావుగార్లు (గుంటూరు.)

ప్రధానకార్యదర్శి: దొడ్డపనూడి రామబ్రహ్మంగారు బి. యల్.

కార్యనిర్వాహక సభ్యులు: బి. వారాయణగాజులుగారు (పశ్చిమ గోదావరిజిల్లా), కె. సత్యం (కాకినాడ), టి. వి. సుబ్బారావు, భావన మొహిద్దీనుగార్లు (కృష్ణాజిల్లా యస్. హనుమంతరావుగారు, బుల్లిరహీంగ (గుంటూరు), పి. వకటరత్నం (బెజవాడ), టి. అన్నయాచారి, దారపు రెడ్డి వెంకటరత్నం, కె. వెంకయ్యగార్లు (మోటారు పనివారుల ప్రతినిధులు.)

ఆంధ్రరాష్ట్రపు ఆఫీసు బెజవాడలోనే ఉండేటందుకు తీర్మానించిరి. సభలకువచ్చిన ప్రతినిధులకు కృష్ణాజిల్లా మోటారుట్రాన్సుపోర్టువారి సంఘం తరఫున వ్యవస్థాపకులు వెంకటరత్నంగారు అల్పాహారమిందు నొసంగిరి.

మదనపల్లిలో ఇంఫ్లుయెంజాలు

మదనపల్లి, అక్టోబరు 26: మదనపల్లిలో రోజుకు రోజుకు ఇంఫ్లుయెంజాలు విపరీతముగ పెరిగిపోతున్నాయి. బాధుగలను వెంటనే కంట్రోలు చేయవలెనని అధికారులను ప్రజలు కోరుచున్నారు.

పీఠాపురాంధ్రగజపతి అంకరాజుగారు

తణుకు, అక్టోబరు 27: శ్రీ పిఠాపురపు అంకరాజుగారు తమ 48 వ ఏట స్వర్గస్థులగు 25 తేదీ మధ్యాహ్నం 3 లేదా 4 గంటలకు స్వర్గస్థులైనారు. యీ సందర్భములో కెమికల్ యిండస్ట్రీస్ (ఇండియా) లిమిటెడ్ కంపెనీలో యిన్సెక్టిసైడులపరిశోధన, స్థానిక బాలసరస్వతీ స్త్రీసమాజ అభివృద్ధిగురకు చాల పనిచేసిరి.

రద్దుచేసి ఎన్నికలు జరుపండి

ప్రభుత్వమువారికి తిరుపతి పురపాలకసంఘం జవాబు

తిరుపతి, అక్టోబరు 27: ఈ దినమున తిరుపతి పురపాలక సంఘ సమావేశము శ్రీ యం. శ్రీనివాసాచారిగారి అధ్యక్షతను జరిగెను.

లోకల్ బోర్డు డిప్టీ ఇన్‌స్పెక్టరు తిరుపతి పురపాలకసంఘ పరిపాలన చక్కగా లేదనియు, పథకములలో వికృతత్వము చేయనియు, కమిషనర్ శ్రీ పానకాల పిచ్చిరెడ్డిగారు చక్కగా తమపనులను నిర్వహించుచున్నారనియు తమ తనిఖీనివేదికలలో చెప్పియుండిరి. దీనిని చర్చించినమీదట పురపాలకసంఘమువారు యిట్లు తీర్మానించిరి.

"పురపాలకసంఘములో మంచినీళ్ల సప్లయి, విద్యుచ్ఛక్తి దీపములు, డ్రైనేజీ యుండినప్పటికిని అధికారులు సంఘపరిపాలన బాగులేదని తెల్పుచున్నారు. అందువల్ల ఈ పురపాలకసంఘమువారు దీనిని రద్దుచేసి కొత్తయెన్నికలు జరుపవలయునని కోరుచున్నారు.

తెనాలి మునిసిపల్ చైర్మన్ ఎన్నిక

తెనాలి, అక్టోబరు 27: మదరాసు డిస్ట్రిక్టు మునిసిపాలిటీల యాక్టు 12 (1) సెక్షన్ ప్రకారం తెనాలి మునిసిపల్ కౌన్సిలర్లకు చైర్మన్ యెన్నిక నవంబరు 10 వ తేదీ సాయంకాలం కౌన్సిలుహాలులో జరుపబడునని వైస్‌చైర్మన్ జనాబ్ అబ్దుల్‌వాహాబు సాహెబుగారు తెలుపుచున్నారు.

4 వ వార్డునకు ఎన్నికకు అభ్యర్థులు

తెనాలి మునిసిపల్ 4 వ వార్డునకు శ్రీరావి సత్యనారాయణగారి స్థానానికు కౌన్సిల్ ఎన్నిక జరుపుటకుగాను ఇదరు స్థానమునకు శ్రీరావి చినమ్మయ్య శ్రీ యెలక్షర్తి శ్రీరాములు చౌదరిగారు నామినేషనులు దాఖలుచేసిరి. నవంబరు 16 వ తేదీన ఎన్నికలు జరుగును.

వేరుశనగ పండించు రైతుల దుస్థితి

ఎగుమతి సౌకర్యాలు కలిగించాలి

గుంటూరుజిల్లా వ్యవసాయసంఘాధ్యక్షుడు జాగర్లమూడి చంద్రశేఖర్ బి. ఎ. బి. ఎల్. గారి రిట్లు వ్రాయుచున్నారు:

ఉన్నట్టుండి వేరుశనగ ధర హఠాత్తుగా పడిపోయింది మణుపు రు 3/- అమ్మేదిరు 1-4-0 కి తగ్గినది. గుంటూరు జిల్లాలో నేమి, యితరజిల్లాలలోనేమి, మొట్టరైతులకు వేరుశనగపంట ముఖ్యాధారంగా పరిణమించింది. తీరా పంట యింటికి రావడానికి సిద్ధంగా ఉన్నపరిస్థితిలో యీ విపరీతమైన పిడుగుపడంటి వార్తలు రైతుల్లో ఆశాభంగాన్ని కల్గించినది.

ఈ యవకతవకల్ని వినియోగించుకొని వర్తకులు రకరకాల వదంతులు వ్యాపింపజేస్తున్నారు. ఎగుమతులు ఆగిపోవడంవల్ల ముందుముందింకా ధరలు పడిపోవునని రైతులు అయినకాడికి అమ్మివేయడానికి సిద్ధపడుతున్నారు ఇదేమయినదని వర్తకులు మణుపు ఏత్తెక్కు తీసివేతలని, త్రోసివేతలని, పిలయిట్లు వ్యాపారము సాగిస్తున్నారు.

ఈ సంవత్సరం అధికమైన వర్షాలు పడియింతవరకు భూమిలో కాయ భూమిలోనే, మొక్కలు మొలచిపోతున్నది.

ప్రభుత్వము వేరుశనగకాయను ఇతర దేశాలకు ఎగుమతి చేయడం నిషేధించినందువల్ల యీ దుస్థితి సంభవించినట్లు తోస్తున్నది. మనదేశంలో చాలినంతపంట నిల్వ ఉన్నప్పుడు యితర దేశాలకు ఎగుమతి చేయడానికి అనజ్ఞ యివ్వకపోతే అర్థం లేదు.

ప్రభుత్వమువారుకూడా లాంచెము కన్న విప్పాలి. ధాన్యంబస్తాకు ధర నిర్ణయము చేయజాలిన మద్రాసుప్రభుత్వము యీ వేరుశనగకాయకూడా మణుపుకు యింత ధర ఉండాలి అని ఎందుకు నిర్ణయం చేయరు? కాబట్టి అధికం మణుపుకు రు. 2-8-0 లకు తక్కువగాకుండా ధర నిర్ధారణ చేయాలి.

ఈ వివరాలన్నీ మద్రాసు గవర్నమెంటు అధ్యాయిజనుగారికి వచ్చజెప్పడానికి, రాజధాని వ్యవసాయసంఘ అధ్యక్షకార్యదర్శులను, శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డి, ముని కన్నయ్యగార్లను వ్యవసాయదారుల తరఫున డిప్యుటేషన్‌గా వెళ్లవలెనని వారికి విజ్ఞప్తిచేశాను.

యీరోగా వ్యవసాయదారులు సక్రమమైన అందోళన జరిపి సర్వులుచేసి ప్రభుత్వాలకి పరిస్థితులు తెలియజేయాలి. ఎగుమతి చేయడానికి ఉన్న నిషేధాన్ని తొలగించడం, కనీసధర నిర్ణయించడం రైతుకు చాలా అవసరం.

పెర్కలి చేనేత పారిశ్రామిక సంఘం

పెర్కలి చేనేత పారిశ్రామిక సంఘానికి పై. రామకృష్ణారావుగారు అధ్యక్షులుగను, నార్ల హరికృష్ణచౌదరిగారు కార్యదర్శిగను ఎన్నుకోబడిరి.

గుంటూరు

అక్టోబరు 24: నిన్న సాయంకాలము ముస్లిం విద్యార్థిఫెడరేషను తరఫున శ్రీయుత కే. సత్యనారాయణ ఎం. ఏ. బి. యల్. గారు "పాకిస్థాన్"నుగూర్చి మాట్లాడారు. జనాబ్ అబ్దుల్‌వలీ బి. ఏ. బి. యల్., అధ్యక్షత వహించారు.

మదనపల్లి

అక్టోబరు 26: "గాంధీజీ విలాన్ని ఒక మహత్తరమైన శక్తి నడుపుతుంది. అహింసాత్మకమైన అతని అసహాయోద్యమం దేశదాస్య విమోచనము గావిస్తుంది" అని నిన్న టిదినం బిసెంటుహాలులో సమావేశమైన కళాశాలా విద్యార్థినీ విద్యార్థుల నుద్దేశించి డా॥ డి. సురుమూర్తి ఎం. ఎ., పి. హెచ్. డి. గారు గాంధీజీవితాన్ని గూర్చి ఉపన్యసిస్తూ చెప్పిరి.

సర్ సి. ఆర్. రెడ్డి

బెజవాడ, అక్టోబరు 30: ఉత్కళ విశ్వవిద్యాలయ ఆరంభ ఉత్సవమునకు, ఆంధ్ర విశ్వవిద్యాలయ ప్రతినిధిగా సర్ సి. ఆర్. రెడ్డిగారు వెళ్లుచున్నారు.

కావలెను

గొప్ప తరగతి వివిధ రంగుల పని డబుల్‌కలర్ ఆఫ్‌సెట్ ప్రెషిన్ ఆపరేటర్లు కావలెను. ఉద్యోగము బీహారు. సెలెక్టు కాబడిన అభ్యర్థులకు యింటర్‌వ్యూ నిమిత్తమై రైల్వేచార్జి యివ్వబడును. వయసు, అనుభవము, కావలసిన జీతము మొదలైన వివరములతో దిగువ అడ్రసుకు వ్రాసుకొనుడు. బాక్సు నెం. 1309 C/O ఆంధ్రపత్రిక, మద్రాసు.

ఫ్యాక్టరీ - "తిరుచినాపల్లి" Telegram : "Santha" Trichinopoly.
ఒరిజినల్
శాంతా వజ్రములు
మిక్కిలి ప్రకాశమైనవి
రిజిస్టర్డు

రిజిస్టర్డు
నెం. 61228
నెం. 61228
రాయల్ స్టార్ వజ్రములు
గ్యారంటీ పౌను గెట్టిడిమ్మిలో తయారుచేయబడిన రాళ్లుపెట్టిన నగలు మావద్ద చిక్కును.
బయటూరు ఆర్డర్లు వెంటనే గమనింపబడును.
ప్రొప్రయిటరు:— వి. పి. నరసిమ్మలు నాయుడు,
షరాఫు వ్యాపారం, పెద్దబజారు, తిరుచినాపల్లి.

వేజీలు 840 సంపూర్ణభక్తవిజయము వెల 6-0-0
భరతఖండ మంతయు సంచరించి, అనేక తీర్థక్షేత్రములు భక్తులను యోగులను సేవించి విజ్ఞానమార్జించినట్టిన్నీ, ఆంధ్ర, ఆంగ్ల, హిందీ, బంగాళీ భాషలలో మహాపండితులైన శ్రీ జొన్నలగడ్డ సత్యనారాయణమూర్తిగారి రచించినారు. దళసరికాగితాలు. కాలికోబైండు. రు. 6-0-0 ముందే పంపి రైలుస్టేషన్ పేరు తెలుపువారికి ఖర్చులు మేమే భరించి పుస్తకం పంపెదము. సరస్వతీ పవర్ ప్రెస్ రాజమండ్రి, అని వ్రాసేది.

ఈస్ట్రన్ రెమిడీస్ (బెంగాల్)
EASTERN REMEDIES ALKUTTA-MADRAS
అన్నిరకముల శుద్ధమైన ఆయుర్వేదౌషధములు మావద్ద దొరకును. మీరు మద్రాసు ఆఫీసులో మా విజిటియర్ డాక్టర్ ఏ. సర్కార్, ఆయుర్వేదాచార్య (బెనారెస్) గారిరో స్వయముగా గాని ఉత్తరము ద్వారా గాని ఎంతకాలమునుండి యున్న యేవిరమైన, క్లిష్టమగు జబ్బుకైనను, సంప్రదించి వ్యాధిస్వభావమును, చికిత్సను, సలహాను తెలిసికొనవచ్చును.
మద్రాసు సెంటరు: 17-సి, బ్రాడ్వే.
ఆంధ్రజిల్లాలకు సోల్ యేజంటు:-సి. కృష్ణమూర్తిగారు, బెజవాడ.
కలకత్తా ఆఫీసు:-143-బి. కే. మెయిత్రారోడ్, బార్నగోర్.

మొగలులకాలంలో ప్రజలు ప్రయాణములు
ఇనుపకడ్డీలు అమర్చిన చక్రములతో గడగడమని నడచు బండ్లలో ప్రయాణము చేయుటకు విసిగి వేసారేవారు.
కాని యిప్పుడో
స్వస్తికా బ్రాండ్ బండ్లకైర్లు
టోంగా టైరు
మీకు అట్టి భయము తొలగించి మీ బండి సముద్రపు అలలుమాదిరి మెత్తగా నడచునట్లు చేసినవి.
THE EAST INDIA RUBBER WORKS LTD. PRODUCT.
డిస్ట్రిబ్యూటర్సు:
బసంత్ గోకేల్ అండ్ కో
గాంధినగర్, బెంగుళూరు సిటీ.

కొహ్లు! కొహ్లు!! కొహ్లు!!!
ఎక్స్‌పెల్లర్లకు బదులు

నోటిలో, పొట్టలో, పేగులు మొదలైన ఏకకణ సూక్ష్మజీవులు అయినందు 12గంటలలో 84 మందిగలు చొప్పున తీసును. పెట్రోలియం మోలాస్ నుండితగిన ఆయిల్ ఇంజను నుండిగాని 10 హెచ్. పి. తో పనిచేయును. కాయ్య గాడుగులతో తయారైన సూదిపుల్లకంటె దీనితో తయారైనసూదెలు ఎక్కువ మేలురకంగావుండును. మా కొహ్లు యంత్రములు ఇండియాలో అనేకచోట్ల పనిచేయుచున్నవి. పూర్తివివరములకు వ్రాయుము.
GURU NAN

కడుపునొప్పి

నీవటుల చిక్కువడితివా?

కడుపునొప్పి బాధకండి విముక్తులవుగమ్ము, ఎడతెగని అజీర్ణతను సహించి కడుపులో పుండు ఏర్పడువరకు ఆలస్యింపవలదు ఇందుకై

మెక్లీన్ బ్రాండ్ స్టమక్ పౌడర్

నీకు ముఖ్యావసరము

ఈ అమోఘమైన ఔషధము కడుపు సంబంధమైన జబ్బులను కడుపుపుటలో అద్భుతమైనది. అధిక ఆమ్లమును తగ్గించును. లోపలపుండుచే మంటబెట్టెడు ఉపరిభాగములను పంరక్షించుటకై, మీద ఒకపొరను ఏర్పాటు చేయును. బాధ నుపశమింపచేసి, పిత్తమును పారద్రోలి, జబ్బు నివారణచేయును. తదుపరి సుఖానుభవము కొన్ని నలవికాదు. నీవు తీసుకొను ప్రతి ఆహారము సంతోషకరముగనుండుటయే గాక, నీకు మేలొనర్చును. తక్షణమే మెక్లీన్ బ్రాండ్ స్టమక్ పౌడర్‌ను సంపాదించుము.

హెచ్చరిక!

చౌకరకపు మందులను కొనకుడు. ప్రతి ప్యాకెట్టు మీద నంకు ట్రేడ్ మార్కు యున్నూ, అలెక్స్ సి. మెక్లీన్ యొక్క సంతకమును గమనించుడు.

కావలెను

అనకాపల్లి, మునిసిపల్ హయ్యర్ ఎలిమెంటరీ స్కూలులోని విద్యార్థులకు వేనుపని (Rattan Work Instructor) నేర్పుటేచరు 20-½-24-2 2-80 స్కేలులో G. O. నెం 1714 తు. తే 27—7—39 కి నవసరించి కావలెను.

యోగ్యతలు, వయస్సు, కులము, వారి దరఖాస్తులతో వ్రాసి యీ ఆఫీసుకు తే 10-11-44 దీ లోగా పంపవలెను.

మున్సిపల్ ఆఫీసు. అనకాపల్లి, ది 20—10—44. | జే. మోహన్ రావు, కమీషనరు.

వేలము నోటీసు

ఫారెస్టు డిపార్టుమెంటు-బస్తర్ స్టేటు

బస్తర్ స్టేటు దక్షిణ భాగములోని కూపులు, చెట్లు, డిపార్టుమెంటు ద్వారా పనిచేయించబడిన కలపయున్ను 20—11—44 తేదీని బస్తర్ స్టేటులోని కుంటగ్రామములో పగలు ఒంటిఘంటకు ఏలం వేయబడును. ఈ విషయమై వివరములు కావలసియున్నచో క్రింది అడ్రసువారికి వ్రాసిన తెలియగలవు.

చీఫ్ ఫారెస్టు ఆఫీసరు, బస్తర్ స్టేటు (పోస్టు జగ్దల్‌పూర్)

వారక్కడ ఉన్నారు

ఇద్దరు గూర్ఖాలకు 128 జాపనీస్ బలి

తూర్పు బర్మాలో నలుగురు గూర్ఖాలు ఒక బలిష్టమైన జపానుదళంలో చూడబడ్డారు. ఒకడు చనిపోవడం, ఒకడు పట్టుబడడం జరిగింది. మిగతా యిద్దరు అస్కరు నాటునదాగి ఏమి జరుగుతున్నదీ చూస్తున్నారు. జపానువారు అతిశయంతోషంతో తమకు బైటికి చిక్కినవానిని చంపుకుపోతున్నారు. తమ వైపు వస్తున్న జపానువారిపై చాటున వున్న ఇద్దరు గూర్ఖాలు కాల్పులు ప్రారంభించారు. జపానువారు అదిరిపోయి, వెల్లకెదురై, రక్షణస్థానాలకు పోయారు. అసందర్భంలో గూర్ఖాలైదీ పారిపోయాడు. మిగతా గూర్ఖాలు ఇద్దరున్నూ కాల్పులుచేసి 28 మంది జపానువారిని చంపి వెనక్కి వెళ్లిపోయారు. వారు తిరిగి తమ శిబిరాన్ని చేరుకున్నారు. చచ్చిపోయాడనుకున్న గూర్ఖా తప్పించుకొని వచ్చిచేరాడు.

ఇటువంటి వారితో పనిచెయ్యాలని వుంటే, భారతసైన్యంలో చేరడం గురించిన వివరాలను ఏ రిక్రూటింగు ఆఫీసులోనైనా అడిగి తెలుసుకొనండి. 10

త్రాగండి!

కలాసా
కర్ బెటా
మార్ట్
యొస్టేట్ల

టీ

త్రాగి ఆరోగ్యంపొందండి.

దొరకు చోటు:

సాకమ్మాన్ కాఫీడిపో

బెజవాడ, విశాఖపట్టణము, రాజమండ్రి, గుంటూరు, తెనాలి, ఒంగోలు, ఏలూరు, కాకినాడ, విజయనగరము, మచిలీపట్నం.

బహిష్టు ఏకారణముచేతనైన నదే 4, 5 మాసములుగా విరిగిపోయినచో "ఋతుప్రవర్తిని" వాడిన తప్పక 24 గంటలో గుణము కన్పించును. చెడుపుచేయదు. ఖరీదు రు 2/8. నంతాన నిరోధమునకు "పర్వతి" శాస్త్రీయము రు. 3-0-0. శాస్త్రీయము రు. 1-8-0 తపాలాఖర్చులు వేరే.

Kaviraj R. CHAKRAVORTHY, Bhoanipore, Calcutta.
Stock sts:- Appah & Co., Esplanade, Madras.

కుష్ఠు, బొల్లి వగైరా

మేహమచ్చలు, సెగ, పవాయివ్యాధులకు. గ్యారంటీ చికిత్స: క్యాటలాగు ఉచితము. జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, బి. రెడ్డి & కో. (రిజిష్టర్డు) గోపాలపురం, తూ॥ గో॥ జిల్లా

పాలసుగంధితైలం

సర్వమెహము, మేహపొడలు, మచ్చలు, చర్మరోగములు, కీళ్లనొప్పులు మొదలగువాటిని అందించుటలో సర్వాయుధం. 20 తు॥ డబ్బి రు. 2-8-0 విపి. అ. 10

పి. శి. వి. అండ్ కంపెనీ, ఆయుర్వేద సమాజం, పెరిదేవి, నెల్లూరుజిల్లా

కుటీరపరిశ్రమ—7, సీనియరిటీ, జాక్సిజాక్, పెత్తెల్ టాప్ ఎక్సరుగ్.

"లివరైట్స్"

పిల్లల కడుపులో బల్లవ్యాధికి

యుద్ధానంతరం బ్రిటన్ స్థితి

ఇండియాను వదులుకొన ఇష్టపడదు

న్యూయార్కు, అక్టోబరు 28.—'హార్పర్సు' అనే ఒక మాగజనుపు వ్యాసకర్త సంపాదకుడుగా వుంటున్న జాను సిమరుగారు నవంబరునెల సంచికలో ప్రచురించిన ఒక వ్యాసంలో ఇలా వ్రాశారు:

"ఇంగ్లాండు ఈ యుద్ధాన్ని ముగించడం దాని ఆర్థిక వ్యవస్థాక్రమం రక్తం కోల్పోయి పాలిపోయిన స్థితికి రావడంతో ముగిస్తుంది. శాంతిస్థాపనఅయిన నూరునాలుగేండ్లలో మళ్ళీ దానికి వేవేగంగా కొత్తరక్తంపడితేనేగాని అది తిరిగి మామూలుమనిషిఅయి, నలుగురితోపాటు పారాడి బతికేస్థితికి రాబోదు."

యుద్ధాత్పూర్వపు పరిమితికంటె తన ఎగుమతులలో అభివృద్ధి సంపాదించడానికి ఇంగ్లాండుకుగల అవకాశానవకాశాలను గురించి ముచ్చటిస్తూ ఇలా తీర్మానించి చెప్పారు: "కనికరమూ, కరుణా లేకుండా మహాకఠినచిత్తంతో ఆర్థికయుద్ధం సాగిస్తే కాని ఇది సాధ్యపడదు అందుకు మొట్టమొదటి మెట్టుగా ఇంగ్లాండు తన సామ్రాజ్యంచుట్టూరా ఒక గట్టిగోడ నిర్మించుకొని, అధికవిశేషాలయొక్కా, భారతదేశంయొక్కా, పలసరాజ్యాలయొక్కా వాణిజ్యం సర్వేసమస్తమూ మొత్తం గుత్తకు పుచ్చుకొన్నట్లుగా తనకే సంపూర్తిగా అభివృద్ధిచేట్లు చేసుకోవలసి వుంటుంది.

మాటల్లోమాట. మనకూడా సాధ్యమైనంతత్వరలో భారతదేశానికి స్వాతంత్ర్యం ఇవ్వాలని దీనికి విరోధం సాధించేవిషయంలో మన సానుభూతి చూపవలసియున్నది. భారతదేశం బ్రిటను దేశపు రాజకీయపట్టులో వున్నంతకాలమూ అది బ్రిటనుమార్కెట్లలో ఒకటిగానే ఉండిపోక తప్పదు. ఏరోజునయితే భారతదేశం విముక్తిపొంది సర్వస్వతంత్రమవుతుందో ఆరోజున ఆమార్కెట్టు ఎండిపోనారంభిస్తుంది కారణ మేమంటే—స్వాతంత్ర్యభారతదేశం తన వాడుకదారులకు కావలసిన సరుకులన్నీ తానే స్వయంగా సరఫరాచేయడానికి తగిన పారిశ్రామిక యంత్రతంత్రాలను నిర్మించుకొనడానికి యత్నించితీరుతుంది. రెండవది: ప్రస్తుతం తాను ఇంగ్లాండునుంచి కొంటున్న వస్తుసామగ్రిని తిరుపతి ఇతరదేశాలనుంచి తెప్పించుకొనడానికికూడ అది పూనుకోవచ్చు.

యుద్ధం ముగిసీ ముగిసినవెంటనే ఎగుమతి మార్కెట్లకోసం గ్రేటుబ్రిటను తప్పనిసరిగా ప్రచండపోరాటం సాగించవలసి వస్తే పట్టుసడి అది భారతదేశాన్ని సుతరామూ వదలకోలేదు"

భారతదేశ దుస్థితి

ఎరిక్ బ్రాడ్బంటు లేఖ

లండను, అక్టోబరు 27: ఇండియాకు పయనం కట్టేముందర ఇదేదో ఒక గొప్ప సౌభాగ్యసంపన్నమైన దేశమని అభిప్రాయపడియుండిన తమ అభిప్రాయంతీరాఇక్కడికివచ్చిన తరువాత ఎలా చెదిరిపోయిందో పడమటి ఆఫ్రికానుంచివచ్చి ప్రస్తుతం ఇండియాలోవున్న యాత్రికదళంలోని ఎరిక్ బ్రాడ్బంటు గారు తన మరికొందరు ఆఫ్రికను సోల్జర్లున్నూ నేటి స్పెక్టేటరు సంచికలో ప్రకటింపబడిన ఒక లేఖలో ఇలా వెల్లడించారు బ్రాడ్బంటు ఇలా వ్రాశారు:

"సైబీరియాలో మూడవ్వర సంవత్సరాలు కాలక్షేపంచేసి గత యేడాది నవంబరులోనే ఈ సైబీరియాను సేనల తోపాటు నేనీదేశానికి చేరుకొంటిని. చేరుకొని, ఇక్కడి వ్యవహారాలు కండ్లారా చూడగానే నాకు నిలువునా కూలిపోయినట్లయినది. సైబీరియాలోని పట్టణాల్లోనూ, పల్లెల్లోనూ నేనే సుచూచిన ఉల్లాస జీవితాలకూ, ఆరోగ్యభాగ్య జీవితాలకూ ఇక్కడివారి జీవితాలకూ హస్తిమశకాంతర భేదం కనిపించింది ఎక్కడచూచినా ఇక్కడ నాకు దారిద్ర్యమూ, దౌర్భాగ్యమూ, దైన్యమూ ఇవే కనిపించాయి. నాకేనే మో అనుకుంటే, నాతోటివున్న ఆఫ్రికను సైనికులకుకూడా ఇలాగే తోచిందట ఇక్కడికి రాకముందు తాము విన్నదానికీ, వచ్చిన పిమ్మట కన్నదానికీ సంబంధమేలేదని వారుకూడా ఆశాభంగం వెల్లడించారు. ఇక్కడికివచ్చింది మొదలుకొని వారు ఇక్కడి పట్టణాల్లోని మురికివంటలకు, చెత్తచెదారాల కంపులకు బాగా అలవాటు పడిపోయినారుకాని పట్టణప్రజల ఆరోగ్యసూత్ర అపజ్ఞానానికి వారు ఈసడించుకొంటున్నారు. ఎక్కడికిపోయినా వారికి 'బ్లీస్' 'బ్లీస్' అని అరచుకొంటూ బిచ్చగాండ్లు ఎదురయి చుట్టుముట్టేవారట. ఆ బిచ్చగాళ్లలో ఎక్కువమంది లేప్రాయంలోవున్న పసిపిల్లలట. ఆలనా పాలనాలేని దౌర్భాగ్య దామోదరులట. పిల్లలంటే ప్రేమతో పడిచచ్చే ఆఫ్రికనులకు ఇది మింత దుర్భరంగా కనిపించింది.

రాష్ట్రసహకార సభ

ముఖ్యతీర్మానాలు

చెన్నపురి, అక్టోబరు 30: "యుద్ధానంతరము సహకారోద్యమము ప్రధాన పాత్ర వహించగలదని స్వదేశములు అంగీకరించి యుండుటచేతనూ, భారతదేశములో వ్యవసాయము లాభసాటి వృత్తిగాకపోవుటచేతనూ, 100 కి 65 వంతులు వ్యవసాయమే జీవనముగా గలిగియుండుటచేతనూ, వ్యవసాయ పరిశోధనాసంస్థకు సైదోడుగా సహకార పరిశోధనా సంస్థలను కేంద్రమునందును, రాష్ట్రములందును నెలకొల్పవలెనని ఈ సభవారు తీర్మానించారు అను తీర్మానము 25 వ రాష్ట్రీయ సహకారమహాసభ నా రామోదించిరి.

తొలుత రామదాసుగారి మృతికి సంతాపము దెలుపుచు సభ్యులందరూ నిలబడి తమ భక్తి గౌరవముల వెల్లడించుచూ తీర్మానము నామోదించిన మీదట ఈ క్రింది తీర్మానముల సభవారామోదించిరి. ఈ రాష్ట్రమున సహకార వ్యవసాయశాఖల నమలు జరపాలి. గృహపరిశ్రమలు, వ్యవసాయము, పశుపుష్టి మున్నగు విషయముల అభివృద్ధికై ప్రభుత్వమువారు ప్రత్యేకము యుద్ధానంతర కమిటీలలో ఒక ఉపసంఘం వేయనందువల్ల రాష్ట్రీయ సహకార సంఘమువారి పీటి అభివృద్ధికి ఒకస్కీమును తయారుచేయవలెను. గృహపరిశ్రమల స్థాపించుటకు రు 5,000 గ్రాంటునిచ్చిన రాష్ట్రీయ సహకార బ్యాంకువారికీ సభవారు కృతజ్ఞులు. సహకార పద్ధతులపై గృహపరిశ్రమల పెంపొందించుటకు ఒక డెప్యూటీ రిజిస్ట్రారును ప్రభుత్వమువారు నియమించవలెను. వ్యవసాయాభివృద్ధికి ఒక దీర్ఘకాల విధానమును తయారు చేయవలెను పరపతి సంఘాలు మూడేళ్ల మించి ఋణాలివ్వరాదనే ప్రభుత్వ నిబంధనను సడలించి 5 ఏండ్లవరకు గడువు పెంచాలి.

తనఖాడిక్రీ లిచ్చే అధికారం రిజిస్ట్రారు వు డేట్టు సహకార శాసనాన్ని సవరించాలి పంపాలక సంఘాల్లో స్టోర్సుకు క్రయవిక్రయ సంఘాలకు, పరపతి సంఘాలకు ప్రాతినిధ్య మివ్వటానికి పెట్టుబడి ఇచ్చే బ్యాంకుల నిబంధనలు అనువుగ సవరించాలి.

బిల్డింగ్ సొసైటీలకు ప్రభుత్వాలిచ్చే ఋణాల వడ్డీరేటు 4¾% నుంచి 3½% కు తగ్గించాలి భూమి తనఖాబ్యాంకులకు ఇచ్చేడబ్బుకు వడ్డీరేటుగూడా తగ్గించాలి భూమి కలసవిధానం సహకారవ్యవసాయ విధానాలు రెవెన్యూశాఖ క్రిందకు గాక సహకారశాఖక్రిందకు తేవాలి.

దొంగ మార్కెటు నిరోధి చటాలికై సహకారస్టోర్సు సంఘాలే టోకువర్తకులుగాను చిల్లర అమ్మకందార్లుగానూ పరిణమించాలి. డ్రగ్సుకంట్రోలు ఆర్డరుక్రింద మందులగూడా అమ్మనియ్యాలి వీటిపై మంచితనిఖీ ఏర్పాటు చేయించాలి. రేషనింగ్ ధరలకంట్రోలు ఆహార సంఘాల్లో సహకారసంఘాలవారికి ప్రాతినిధ్యం ఇవ్వాలి ఆహారపదార్థాల రవాణా త్వరితంగా జరిపించాలి. పంచదార, కిరసనాయిలు, వ్యవసాయ పనిముట్లు, సిమెంటు మున్నగునవి సహకార స్టోర్సుకు అమ్మటానికి ఇవ్వాలి. అధ్యక్షుల స్వస్తివచనాలతో రామలింగంచెట్టియార్ అభివందనాలతో సభ ముగిసింది.

చేనేత వస్త్రముల లాభ నిర్ణయము

గుంటూరు, అక్టోబరు 26: చెన్నరాష్ట్ర చేనేత పారిశ్రామికుల సంఘ ప్రధానకార్యదర్శి శ్రీ ప్రగడ కోటయ్యగారిట్లు వ్రాయుచున్నారు.

చేనేత వస్త్రములకు పెక్సుమార్కు, సీలింగురేట్లు విధించడము అసంభవమని యా, పరిశ్రమకు చాల నష్టదాయకమనియు కేంద్ర ప్రభుత్వమువారు గుర్తించియే గత సంవత్సరము 1943 నూలుబట్టల కంట్రోలు ఆర్డరునుండి చేనేత వస్త్రములను మినహాయించిరి. చేనేత వస్త్రముల కిప్పుడు సీలింగురేట్లు నిర్ణయించబడుననే వదంతి కేవలము నిరాధారము. కాని యిటీవల రాష్ట్రీయ టెక్స్టయిల్ కమీషనరుగారు చేనేత వస్త్రోత్పత్తివారులకులాభనిర్ణయమును చేసి అమలునందు పెట్టిరి. ఇందువలననే ప్రజలలో అనేకరకాల అభిప్రాయాలు బయలుదేరి, చాల కేంద్రాలలో బట్టలు విడుదల గాక వేలకొలది పారిశ్రామికులు నానా కష్టనష్టములకు గురియగుచున్నారు. పారిశ్రామికుల యిబ్బందులను గుర్తించి, రాష్ట్రీయ టెక్స్టయిల్ కమీషనరుగారు, వారు ప్రవేశపెట్టిన చేనేతవస్త్రోత్పత్తివారులలాభనిర్ణయపద్ధతి అనులుపరచుటనిలిపివైచిరి.

బర్మాపరిపాలన

క్యాండి, అక్టోబరు 28: సిమ్లాలోయిప్పుడు ఉన్నటువంటి బర్మాప్రభుత్వం ఆదేశపరిపాలనకు ఒకప్రణాళికను సిద్ధపరచియున్నదని యీవారం ఉదయం అధికారరీత్యా ప్రకటింపబడెను. ఆదేశప్రజలకు అన్నవస్త్రాదులు సప్లయిచేయుటకు ఏర్పాట్లు జరుగును. బర్మాలో యిప్పుడు పంటలు సరిగా పండడంలేదు. ఇండియానుండివారికి బట్టసప్లయికూడా కుదురలేదు అందువల్ల ప్రజలు చాలాకష్టపడుచున్నారు. (ఆ ప్రె)

మృగాలనుకొని మనుష్యుల వేట

తిరుపతి, అక్టోబరు 27:

రెండురోజుల క్రితం చంద్రగిరి సమీపమున నున్న ఒక గ్రామములో రాఘవరెడ్డి అను జాతేదు వేటకు పోయెట. ఇద్దరు పయిరుకు కావలియుండిరి. వారు నల్లగుడ్డ పై వేసుకొనియుండిరట వీరిని ఏదో మృగములు అని యెంచి అతడు కాల్చెనట. ఒకడు వెంటనే చనిపోయెను. మరియొకడు తిరుపతి ఆస్పత్రిలో చనిపోయెను. పోలీసువారు అతనిని అరెస్టుచేసియున్నారు.

తిరుపతి పురపాలక సంఘ అధ్యక్షులు శ్రీయం. శ్రీనివాసాచారిగారు తమ పెరోలు కాలము పూర్తియైనప్పిమ్మట ఈ దినమున తంజావూరికి బయలుదేరిరి.

మదరాసు ధరలు

మదరాసు, అక్టోబరు 30:

వేరుసెనగ: (531 పౌ॥ బా॥ 1 కి ఎక్సు కోస్తా గిడ్డంగులు) క్రొత్తరకం పెడినపప్పు డిటో ఆఫీసువెల 62-8-0 వేరుసెనగ నూనె (ఇంగ్లీషు కాండి 500 పౌను గలది) 1 కి చెక్కురకం స్టాకులేదు ఎక్సుపెల్లర్ సేల్స్‌టాక్సు తో వెల 150-0-0 కొబ్బరి నూనె 38 పౌను గల డబ్బా 1 కి 18-2-9 కొబ్బరి కాయలు (సిలోనురకం) 1100 కి 130-0-0. 150-0-0: రెండోరకం కొబ్బరిచెరి 95-0-0: 105-0-0: ఆముదము (మిల్ డిలివరీ) ఎక్సు పెల్లరు పర్ ఇంగ్లీషు కాండి 500 పౌనులుగలది 11 వ రకం 170-0-0

పత్తిదారం: కాన్పూరు 51-0-9 51-8-9 బంగారు, వెండి: నవరను 1 కి (చిల్లరధర) 45-4-0 పెట్లాంగారు తులం 65-0-0 పీనవెండి తులము 100 కి (రెడి) 120-0-0 తులం వెండి 1 కి 1-4-0.

పేల్చుటాకు, ప్రత్యేకం

నూలుధరలు

మధురమిల్సు:— 20 నెం. బూడిదెరంగు (10 పౌ) రూ. 13-0-3. 40 నెం. బూడిదెరంగు (5 పౌ) 10-0-0. 60 నెం. బూడిదెరంగు (5 పౌ) 19-8-6. 80 నెం. బూడిదెరంగు (5పౌ) 26-7-0. కొయంబత్తూరు మిల్సు:- నెం. 20½ కంబోడియా (10 పౌ) 13-1-3. 40 నెం. కామదేను (10 పౌ) 20-0-0. 40 నెం. ఇతరరకాలు (10 పౌ) 20-0-0. 60 నెం. కొత్తరి మొదటిరకం (5 పౌ) 19-8-6. 60 నెం కాన్సిన్ (5 పౌ) 19-8-6. 80 నెం. ఇతర రకాలు (5 పౌ) 26-7-0. 100 నెం. ఇతర రకాలు (5 పౌ) రూ. 35-1-0.



'దైవఘటనలు' జరుగుతున్నప్పటికీ

5 నిమిషాలకంటె తక్కువకాలంలో 1934 వందు భీకరభూకంపం ఫలితంగా 7,000 మంది కంటె హెచ్చుగా జనవర్గం కలిగెను. ఎంతో ఆస్తి నాశనమైంది.

సరిగా యెంతమంది చనిపోయినారో యెన్నటికీ తెలియదు. కాని ఒకవిషయంమాత్రం నిజమని చెప్పవచ్చు. భూకంపంవల్ల నష్టపడిన ప్రదేశంలో, కుటుంబపోషకులుగానున్న దృఢకాయులెందరో మరణించారు. కొద్దో గొప్పో వాళ్ల కున్న ఆస్తి నాశనంకావడంవల్ల, బ్రతికివున్న వాళ్ల ఆశ్రితులు దిక్కులేనివారై పోవలసివచ్చింది.

రూబీ జనరల్ పాలిసి అటువంటి 'దైవఘటన' నుండి కాపాడుతుంది. మిమ్మల్నిని మీ కుటుంబాన్ని రక్షించుకోవానికి యింతకంటె మార్గములేదు. రూబీ జనరల్ యిన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్ స్థాపింపబడిన గట్టి పునాదులు, నిర్వహణయందలి కట్టుదిట్టములకు తోడై, మీకు అత్యుత్తమైన రక్షణ యొసగును.

రూబీ జనరల్ ఇన్సూరెన్సు కంపెనీ, లిమిటెడ్.

జీవితము, అగ్ని, నావికాప్రమాదముల భీమావ్యాపారము చేయును.

చేర్మన్: బి. ఎం. బిర్లాగారు.

హెడ్డాఫీసు: 8, రాయల్ ఎక్సేంజిప్లేస్, కలకత్తా.
మద్రాసు బ్రాంచి ఆఫీసు: 337, తంబుచెట్టివీధి, టి. టి.
ఆంధ్ర సబ్ ఆఫీసు: కాశీశ్వరరావు బ్రదర్సు, బెజవాడ.
తమిళనాడ్ సబ్ ఆఫీసు: 17, చిన్నకర్రివీధి, తెప్పకుళం, తిరుచినాపల్లి.
కోయంబత్తూరు సబ్ ఆఫీసు: టవర్ బిల్డింగు, పెరైటీహాలురోడ్.

ఇండియా ప్రభుత్వపు బహుమతీ పత్రాల గురించి

మీప్రశ్నలకు జబాబు లివిగో

"అవి ఎంత ఖరీదు అవును?" రెండు రకాలు ఉన్నవి. రూ. 10, రూ. 100 వు.

"వాటిని ఎక్కడ కొనగలము?" ఇండియాలోని రిజర్వు బ్యాంకు ఆఫీసు లన్నిటిలోను, ఇండియాలోని బ్యాంకు ఆఫీసులన్నిటిలోను, బ్రిటిష్ ఇండియాలోని ప్రభుత్వ ట్రెజరీలలోను, ఇండియా ప్రభుత్వం నారి ట్రెజరీ వ్యాపారం చేస్తూ ఉన్న ఇండియన్ సంస్థానాలలోని ట్రెజరీలోను ఈ బహుమతీపత్రాలు కొనవచ్చును.

"బహుమతులు ఎంతెంత?" లక్షవిభాగాలు లొక్కవరస చొప్పున బహుమతు లిస్తారు. చీట్లు తీసే 100 రూపాయిల పత్రాల వరసకు బహుమతులు:— మొదటి బహుమానం రూ. 50,000. రెండవ బహుమానం ఒక్కొకటి రూ. 20,000 చొప్పున రెండు బహుమతులు. 3-వ బహుమానం ఒక్కొకటి 5000 చొప్పున రెండు బహుమతులు. ఒక్కొకమారు చీట్లు తీసేటప్పుడు దీనిమొత్తం బహుమతుల విలువ 1 లక్షరూపాయిలు. 10 రూపాయిల పత్రాలపై బహుమతులు: మొదటి బహుమానం రూ 2,500. రెండవ బహుమానం 1,250 రూ. చొప్పున రెండు బహుమతులు; మూడవ బహుమానం ఒక్కొకటి 500 రూపాయిల చొప్పున 5 బహుమతులు; నాల్గవ బహుమానం 250 రూపాయిల చొప్పున పది బహుమతులు, మొత్తం ఒక్కొక వరసకు బహుమానాల ధనం 10 వేలు.

"ఒక పత్రానికి ఒక బహుమానం వచ్చిందంటే, ఆపైని చీట్లు తీసే తక్కిన సార్లు దీనిని మరి కలపరనుకొంటాను?" అలాక్కాదు. బహుమతిని సంపాదించిన దయినా కాకపోయినా ప్రతీ పత్రమూ 1949 జనవరి 15 వరకూ చీట్లు తీసినప్పుడల్లా చేర్చబడును. అందువల్ల, మీరు అదృష్టవంతులైతే ఒకే పత్రంతో మీరు అనేక బహుమతులు పొందనూ వచ్చును.

"ఈ బహుమతులపై పన్నులుండునా?" లేదు. వీటిపై రాబడిపన్ను లేదు, సూపర్ టాక్సు లేదు, అధిక లాభాల పన్ను లేదు, కార్పొరేషన్ పన్ను లేదు.

"బహుమతుల మొత్తాలు ఎక్కడ ఇస్తారు?" రెండో ప్రశ్నకు జబాబు గమనించారు కదా. పైన తెల్పిన ఆఫీసులన్నిటిలోను సబ్ ట్రెజరీలలోను కూడా బహుమతి ధనం ఇస్తారు.

"బహుమతీ పత్రాల పెట్టుబడి ధనం తిరిగి వస్తుందా?" ఔను. 1949 జనవరి 15వ తేదీనగాని, తర్వాతగాని పూర్తిగా మీ సొమ్ము మీకు వాపసు ఇవ్వబడును. అంటే, మీ సొమ్మును ఎట్టి ఫర్వాలేక భద్రత గలదు. ఒకటో ఎక్కువో పెద్ద రొక్కపు బహుమతులుకూడా సంపాదించే అవకాశమున్ను కలదు.

ఇండియా ప్రభుత్వపు బహుమతీ పత్రాల గురించి

ఇండియా ప్రభుత్వపు ఆర్థిక శాఖవారి ప్రకటన.

AAA 965 TG.

బి.ఎస్.ఎ. బైసికిళ్లు యూబోట్లను ఓడించినవి.

ఈ సైకిళ్లగూర్చినిజకథ

బి. ఎస్. ఎ. బైసికిళ్లు ఒకస్టీమరులో వస్తుండగ త్రోవలో ఒక యూబోటువల్ల ముంచబడెను. సైకిళ్లన్నియు అడుగునకు పోయినవి. బహుకాలము అచ్చట యుండి రదువాత బయటికి తీయబడినవి. సముద్రపు ఉప్పునీళ్లలో తుప్పుపట్టవలసియుండెను. అయినను ఈ సైకిళ్లు కొంచెమైనను తుప్పుపట్టక కొత్తవిగా యుండినవి. ఈ సైకిళ్లను కొన్నవాడు ఆనందించిరి.

వీటితయారింపు, యోగ్యత దీనికన్న వేరే చెప్ప నవసరములేదు.

ప్రకృతము కావలసినన్ని సైకిళ్లను సప్లయి చేయజాలకయున్నాము. యుద్ధానంతరము కావలసినన్ని సైకిళ్లు, మోటారుసైకిళ్లు, రిక్షాలు, భద్రతలో ఇతర సైకిళ్లకు మించి చాల బొరకగలవు.

BSA

బి. ఎస్. ఎ. బైసికిళ్లు మరియు మోటారు సైకిళ్లు ప్రతియొక భాగము దానికి కావలసిన భద్రతకన్న ఎక్కువ భద్రముగా నుండును.

Edited, Printed & Published by S.SambhuPrasad at the Andhra Patrika Press, 7 Thambu Chetty St., Madras